తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
09 అక్టోబర్ 2026

## సెలవులు వచ్చాయిగా.. ఇంటికి వెళ్ళిపోండి..

- విద్యార్థులను వేధిస్తున్న హాస్టల్ వార్డెన్ జయరాజ్
- సెలవులు వస్తే విద్యార్థులకు సంబరమే
- కానీ విద్యార్థులను ఇంటికి ఎప్పుడు పంపుదామా అనే ఆతృతితో జయరాజ్ ఎదురుచూపులు

**కౌడిపల్లి, అక్టోబర్ 08 (జనంసాక్షి):** మెదక్ జిల్లా మండల కేంద్రమైన కౌడిపల్లి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో గురువారం ప్రైమరీ విద్యార్థుల పరీక్షలు పూర్తి కావడంతో హాస్టల్ వార్డెన్ జయరాజ్, తక్షణమే మీరు ఇంటికి వెళ్లి పోవాలంటూ విద్యార్థులను వేధించడం మొదలుపెట్టాడు.

విద్యార్థులకు ఏం చేయాలో అర్థం కాక పరుగు పరుగున బయటకు వచ్చి రోడ్డుపై కనిపించిన వారి నల్ల విద్యార్థులు వారి మొబైల్ ఫోన్ల నుండి మా తల్లిదండ్రులకు ఫోన్ చేసుకుంటామంటూ బ్రతిమిలాడుతూ వారి వద్ద నుండి ఫోన్లు తీసుకొని తల్లిదండ్రులకు ఫోన్ చేస్తూ వార్డెన్ ఇంటికి వెళ్లి పోవాలంటూ వేధిస్తున్నాడని విద్యార్థులు తల్లిదండ్రులకు ఫోన్‌చేసి శోకసంద్రంలో మునిగిపోయారు. నిజానిజాలు తెలుసుకునేందుకు వెళ్లిన జనంసాక్షి విలేఖరి ముందే మరికొందరు విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చి వార్డెన్ జయరాజుని నేరుగా అడిగసాగారు. దాదాపుగా 15సార్లు మాకు మా పిల్లలు ఫోన్ చేయడమేంటి అంటూ జయరాజ్‌ని అడగడంతో విలేకరి ముందు ఏం మాట్లాడాలో అర్థం కాక నోరు మెదపక పోగా ఇబ్బంది ఏం లేదు మీరు రేపు వెళ్ళండి మీరు అంటూ విద్యార్థులను బుజ్జగింప సాగారు.

ఏడవ తరగతి విద్యార్థులకు ఈరోజు చివరి పరీక్ష మధ్యాహ్నం ఉండగా దాన్ని కాస్త పేరెంట్స్ మీటింగ్ అడ్డం పెట్టుకొని ఉదయమే వార్డెన్ జయరాజ్, ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి తన సొంత నిర్ణయంతో విద్యార్థులకు ఉదయాన్నే పరీక్ష రాయించారు. ఈ పరీక్ష





ముగిసిన అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏడవ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం ఎగ్జామ్ నిర్వహించగా ఆలోపే క్వశ్చన్ పేపర్ లీక్ అయినట్టు సమాచారం దీనిపై ఫోన్ ద్వారా వార్డెన్ జయరాజుని వివరణ కోరగా ఎగ్జామ్ నిర్వహించిన అనంతరం క్వశ్చన్ పేపర్ మా దగ్గరే పెట్టుకున్నామంటూ సమాధానం ఇచ్చారు. దీనిపై ఎంఈఓ బాలరాజ్, జిల్లా విద్యాధికారి డిఇఓ రాజు, ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

## హాస్టల్ మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

- 32వ వార్డులో డ్రైనేజీ పనులను పరిశీలించిన చైర్‌పర్సన్ మాధవి రమేష్

**వనపర్తి బ్యూరో, అక్టోబర్ 8 (జనంసాక్షి):**
వనపర్తి పట్టణంలోని 32వ వార్డులో డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. వారంరోజులుగా కొనసాగుతున్న డ్రైనేజీ పూడికతీత పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మున్సిపల్ కమిషనర్



మిగతా 10లో..

## ఈవీఎం గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో అక్టోబర్ 8 (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్‌స్టాండ్ ఎదురుగా ఉన్న ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ ప్రియాంక గురువారం నెలవారీ తనిఖీలో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లను భద్రపరిచిన గోదాము పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. గోదాము భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు, వీవీ ప్యాట్‌ల భద్రత విషయంలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. గోదాము వద్ద నిరంతర భద్రతా పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. తనిఖీ సందర్భంగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, సీ సెక్షన్ అధికారిని జయసుధ, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై కేసులు ఎత్తివేయాలి: మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



**జడ్చర్ల, అక్టోబర్ 8 (జనంసాక్షి):** జూరాల ఆయకట్టు రైతులపై మోపిన అక్రమ కేసులను ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. హక్కుల కోసం, నీటి కోసం పోరాడుతున్న రైతులపై కేసులు పెట్టడం ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని విమర్శించారు. జూరాల వద్ద ఉద్రిక్తతకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. కృష్ణా నీళ్లను ఒడిసి పట్టడంలో ప్రభుత్వం విఫలమవ్వడంతోనే పంటలు ఎండిపోయే దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలను కాపాడుకోవడానికి ధర్నా చేసిన రైతులపై కేసులు పెట్టడం సమంజసం కాదని ప్రశ్నించారు. ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు మానుకొని, రైతులపై నమోదైన కేసులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రైవేట్ డయాగ్నోస్టిక్, స్కానింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి

- పేదల దోపిడీని అరికట్టాలి: ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండపల్లి రాము

**మహబూబ్‌నగర్ (జనంసాక్షి):**



మిగతా 9లో..

# రైతుల సమస్యల పరిష్కారానికి అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలి

- రైతు, వ్యవసాయ సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 8 (జనంసాక్షి):**
రైతుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, పట్టుపరిశ్రమ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలని రైతు, వ్యవసాయ సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి సూచించారు. మహబూబ్‌నగర్‌లోని అనంత మారుతి ఫంక్షన్ హాల్‌లో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కిసాన్ మేళాను ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం వివిధ వ్యవసాయ పరిశోధనా సంస్థలు, కంపెనీలు ఏర్పాటు చేసిన విత్తనాలు, ఆధునిక యంత్రాలు, సాంకేతిక పరికరాల స్టాళ్లను పరిశీలించారు.

**కోదండరెడ్డి మాట్లాడుతూ...**

రైతులు దేశానికి వెన్నెముక అని, అధికారులు కార్యాలయాలు, యాప్‌లకే పరిమితం కాకుండా పొలాలకు వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడాలని అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, పంటలకు బోనస్ వంటి పథకాలు రైతులకు అండగా నిలుస్తున్నాయని తెలిపారు. పెరుగుతున్న పెట్టుబడి, కూలీల ఖర్చులకు అనుగుణంగా లాభదాయకమైన మద్దతు ధరలు కల్పించాలన్నారు. పంటల మార్పిడిని ప్రోత్సహిస్తూ కంది, సజ్జలు, జొన్నలు, వేరుశనగ వంటి పంటల సాగును పెంచాలని సూచించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలను



బలోపేతం చేసి, దళారుల దోపిడీని అరికట్టాలని, సేంద్రియ వ్యవసాయానికి ప్రత్యేక మార్కెట్ సదుపాయాలు కల్పించాలని కోరారు. కల్తీ విత్తనాల సమస్యను అరికట్టాలని తెలిపారు.

**ఆధునిక సాగుతోనే రైతులకు భరోసా: యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక సాంకేతికతను వినియోగించినప్పుడే వ్యవసాయం లాభసాటిగా మారుతుందని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రైతు భరోసా, ఉచిత విద్యుత్, రుణమాఫీ వంటి పథకాలతో ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందన్నారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న ప్రత్యామ్నాయ పంటలు, చిరుధాన్యాలు, ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించాలని సూచించారు.

**వాతావరణానికి అనుగుణంగా పంటల ఎంపిక: కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

వాతావరణ మార్పులు, అనిశ్చిత వర్షపాతాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు. కిసాన్ మేళాలోని స్టాళ్లను సందర్శించి నూతన విత్తనాలు, డ్రోన్లు, ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన పెంచుకోవాలన్నారు. పంటల మార్పిడి,





కూరగాయల సాగు, ఫామ్ పాండ్లలో చేపల పెంపకం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు.

కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, అదనపు కలెక్టర్ హరిప్రియ, వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు, రైతు సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతుగా జగ్గారెడ్డి, నిర్మల దీక్ష

- కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్
- ఓటు హక్కు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ పోరాటం
- రాహుల్ గాంధీ పోరాటం కొనసాగినంతకాలం మా దీక్ష కొనసాగుతుంది: జగ్గారెడ్డి
- దీక్షకు మద్దతు ఇచ్చిన భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పోశీదెం వీరన్న




**సంగారెడ్డి, అక్టోబర్ 8 (జనంసాక్షి):** దేశ ప్రజల ఓటు హక్కు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఢిల్లీలో చేస్తున్న పోరాటానికి మద్దతుగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఆయన సతీమణి నిర్మల జగ్గారెడ్డి సంగారెడ్డిలో సంఘీభావ దీక్ష చేపట్టారు. బుధవారం రాత్రి 10 గంటలకు ఓల్డ్ బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభమైన దీక్షకు గురువారం భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పొదెం వీరయ్య మద్దతు తెలిపారు.
ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ, దేశ ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటం కాంగ్రెస్ పార్టీ రాజకీయ పోరాటం మాత్రమే కాదని, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం జరుగుతున్న ఉద్యమమని అన్నారు. ఎన్నికల సంఘం వ్యవహారశైలిపై ఆయన పలు ఆరోపణలు చేశారు. ఓటర్ల జాబితాలు, ఎస్‌ఐఆర్ ప్రక్రియపై తలెత్తుతున్న వివాదాలకు ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి...**
ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ప్రతిపక్ష నేతలను పోలీసులు అడ్డుకోవడం, అదుపులోకి తీసుకోవడాన్ని ఖండించారు. ప్రజా స్వామ్య హక్కుల పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. ఆయన పోరాటం కొనసాగినంత కాలం సంగారెడ్డిలో తమ దీక్ష కూడా కొనసాగుతుందని స్పష్టం చేశారు.
నెహ్రూ–గాంధీ కుటుంబం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థల పరిరక్షణకు ప్రాధాన్య మిచ్చిందని జగ్గారెడ్డి పేర్కొన్నారు. మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు కోల్పోయారని, సోనియా గాంధీ సుదీర్ఘకాలం ప్రజా జీవితంలో సేవలందించారని గుర్తుచేశారు. త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీ ప్రస్తుతం ప్రజల ఓటు హక్కు కోసం పోరాడుతున్నారని అన్నారు. ఆయన ఉద్యమానికి ప్రజలంతా మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.
ఈ దీక్షలో నిర్మల జగ్గారెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని రాహుల్ గాంధీ పోరాటానికి సంఘీభావం తెలిపారు.

## 13న ఓపెన్ టు ఆల్ వాలీబాల్ టోర్నమెంట్



**సిర్గాపూర్ అక్టోబర్ 8 (జనంసాక్షి):** సిర్గాపూర్ మండల కేంద్రంలో యూత్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహణ. సిర్గాపూర్‌లో ఈ నెల 13న ఉదయం 9 :00 గంటలకు యూత్ వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం కానుంది. ఈ ఆధ్వర్యంలో అక్టోబర్ 13న జడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్ మైదానంలో ఓపెన్ టు ఆల్ సీజన్ -2 వాలీబాల్ టోర్నమెంట్ -2006 నిర్వహించనున్నారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించ దంతో పాటు క్రీడాకారులు ప్రతిభను ప్రోత్సహించేందుకు టోర్నమెం ట్ను నిర్వహిస్తున్నారు. విజేతలకు ప్రథమ బహుమతిగా 21000/- నగదును, గ్రామ సర్పంచ్ డి శ్రీనివాసరావు పాటిల్, ద్వితీయ బహు మతిగా 11000/- నగదును డి.కిరణ్ రావు పాటిల్ స్పాన్సర్ అంద జేయనున్నారు. క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహ కులు కోరుతున్నారు,

## విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల పంపిణీ




**నాగల్‌గిద్ద, అక్టోబర్ 08 (జనంసాక్షి):**
నారాయణఖేడ్ మండలం భానాపూర్ గ్రామ వార్డు సభ్యురాలు అల్కారి మహేశ్వరి దుర్గయ్య జన్మదినం సందర్భంగా గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, చాక్లెట్లు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మామిడి మొక్క నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల బృందం ఆమెను సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపింది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గుండు మహేందర్, ఉపాధ్యాయురాలు శ్రీలత, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శితో వాగ్వాదం..

- ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- నెలసరి వేతనం సకాలంలో అందడం లేదంటూ ఆగ్రహం..
- విధులకు ఆటంకం కలిగించారంటూ ఫిర్యాదు



**కోహీర్, అక్టోబరు 8 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం పైడి గుమ్మల్ గ్రామంలో నెలసరి వేతనం ఆల స్యంపై పంచాయతీ కార్యదర్శి నర్సింలును పరిశుద్ధ కార్మికుడు గంగాపురం విజయ్, అతని తండ్రి సుభాష్ ప్రశ్నించినట్లు సమాచా రం. ఈ క్రమంలో వాగ్వాదం జరిగి, కార్య దర్శిని దుర్భాషలాడుతూ విధులకు ఆటంకం కలిగించారని ఆరోపణలు వచ్చాయి. దీంతో కార్యదర్శి పోలీసులకు సమాచారం అందించ గా, గ్రామానికి చేరుకున్న పోలీసులు విజయ్, సుభాష్‌లను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. వేతనాల ఆలస్యంపై ఆరోపణలు, ఘటనకు గల పూర్తి కారణాలు విచారణ అనంతరం తెలియాల్సి ఉంది.

## అమరేందర్ రెడ్డి మృతిపై మంత్రి పొన్నం సంతాపం

**కోహెడ, అక్టోబర్ 08 (జనంసాక్షి):** మండలంలోని బస్వాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అమరేందర్ రెడ్డి మృతి పట్ల రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణవార్త తనను కలచి వేసిందని తెలిపారు. దశాబ్దాలుగా సమాజ సేవలో, కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో అమరేందర్ రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయ మని పేర్కొన్నారు. ప్రజా సేవకు, పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని ఎప్పటికీ మరువలేమన్నారు. ఆయన సేవలను పార్టీ శ్రేణులు, ప్రజలు ఎల్లప్పుడూ స్మరించుకుంటారని తెలిపారు. అమ రేందర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తు న్నట్లు మంత్రి పేర్కొన్నారు.

## నూతన మార్కెట్ డైరెక్టర్ వెంకటయ్యకు సన్మానం



**చేర్యాల, అక్టోబర్ 08 (జనంసాక్షి):** చేర్యాల వ్యవసాయ మార్కెట్ డైరె క్టర్‌గా నియమితులైన పచ్చిమడ్ల వెంకటయ్య గౌడ్‌ను గురువారం పాత బస్టాండ్ వద్ద డైరెక్టర్ ను పార్టీలకు అతీతంగా శాలువాతో సత్కరించారు.
ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు బురగోని తిరుపతి గౌడ్, కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సిలర్ పోతుగంటి ప్రసాద్ గౌడ్, అంబాల రాములు గౌడ్, గుడాల శ్రీను గౌడ్, బీఆర్ ఎస్ జిల్లా నాయకులు అంకుగారి శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆడెపు చంద్రయ్య, శనిగరం బిక్షపతిలు మాట్లా డుతూ.. రైతులకు, అన్ని సామాజిక వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేయాలన్నారు. పార్టీలకతీతంగా నూత న బాధ్యతలతో విజయవంతంగా రాణిస్తూ చేర్యాల పట్టణానికి ఆదర్శంగా ఉండాలని అన్నారు.

## సర్పంచ్ నిర్లక్ష్యం.. వర్షం వస్తే పొలాల బాట రైతులకు నరకయాతనే!

- పొలం బాట వైపు తన పొలం ఉన్న కూడా బాటను పట్టించుకున్న పాపాన పోలేదు.. గ్రామ అభివృద్ధిని ఎలా చేస్తాడు
- పొలాల బాట అధ్వానం.. రైతులకు అవస్థలు
- వాగు వద్ద బ్రిడ్జి నిర్మించాలని రైతుల డిమాండ్





**కొల్చారం, అక్టోబర్ 08 (జనంసాక్షి):** గ్రామ సర్పంచ్ పుట్ల గల్ల మోహన్ పొలం బాటలో తన పొలం ఉన్న కూడా పొలాల బాటను పట్టించు కోవడం లేదంటే.. గ్రామ అభివృద్ధిని ఎలా చేస్తాడు అని రైతులు అంటు న్నారు. కొల్చారం మండలం వరి గుంతం గ్రామంలోని కుడి చెరువు సమీపం నుంచి రైస్‌మిల్ ముందుగా మంగమ్మ రోడ్డు, ర్యాగట్ల రోడ్డు మీదుగా పొలాలకు వెళ్లే బాట అధ్వా నంగా మారింది. సుమారు 18 ఏళ్ల క్రితం పనికి ఆహార పథకంలో భాగంగా నిర్మించిన ఈ బాట ప్రస్తుతం వర్షాలకు బురదమయంగా మారడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిసారి వర్షం కురిసినప్పుడు రైస్‌మిల్ ముందు న్న వాగు వద్ద నీరు చేరడంతో పొలాలకు వెళ్లేందుకు రాకపోకలు కష్టతరం గా మారుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో పొలాల బాటను బాగుచేస్తామని హామీ ఇచ్చి ఎనిమిది నెలలు గడిచినా సమస్య పరిష్కారం కాలేదని రైతులు ఆరోపిస్తున్నారు. గ్రామ సర్పంచ్ పుట్ల గల్ల మోహన్‌కు పలుమార్లు సమస్యను వివ రించినా పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. రైస్‌మిల్ ముందున్న వాగువద్ద, నీరుడు దేవ య్య పొలం సమీపంలో చిన్న బ్రిడ్జి నిర్మిస్తే కుడి చెరువు నుంచి గణ పురం చెరువు అంచువరకు ఉన్న పొలాలకు రాకపోకలు సులభతరం అవుతాయని రైతులు తెలిపారు. అధికారులు, గ్రామ పంచాయతీ పాలకులు స్పందించి పొలాలబాటకు మరమ్మతులు చేపట్టి, వాగువద్ద బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## ద్విచక్ర వాహనం ఢీ .. చికిత్స పొందుతూ



**పాపన్నపేట, అక్టోబర్ 8 (జనంసాక్షి):** చికిత్స పొందుతు ఓ మహిళా మృతి చెందింది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు .. నాగ్సాన్ పల్లి గ్రామానికి చెందిన చెల్మెట్టి ఎల్లమ్మ వ్యవసాయ కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. సోమవారం మెదక్ పట్టణానికి వెళ్లి తిరిగి స్వగ్రామమైన నాగ్సాన్ పల్లి కి వచ్చే క్రమంలో ఏడుపాయల కమాన్ వద్ద రాత్రి సమయంలో వేచి ఉన్న సమయంలో ఏడుపాయల నుండి కమాన్ వైపు వస్తున్న ద్విచక్ర వాహన దారుడు ఢీ కొనడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. మృతురాలి కుటింబీకుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేశారు.

## రైతులకు 12 గంటలు విద్యుత్ ఇవ్వనితో రాస్తారోకో నిర్వహిస్తాం



**తూప్రాన్, అక్టోబర్ 8(జనంసాక్షి):** రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 12 గం టల విద్యుత్ సరఫరా చేయనిచో త్వరలో రాస్తారోకో నిర్వహించనున్న ట్లు బిఆర్ఎస్ గజ్వేల్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు తూప్రాన్ విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు రైతులకు రోజుకు నాలుగు ఐదు గంటలు మాత్రమే విద్యుత్ వస్తుందని దీంతో పంటలు ఎండిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు రైతులను కష్టపడితే ఆ ఉసురు ప్రభుత్వానికి అన్నారు. పంటలు పండించడానికి కనీసం 12 గంటల విద్యుత్ అయినా ఇవ్వా లని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ అధ్యక్షు లు బాబుల్ రెడ్డి కృష్ణారెడ్డి రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల భద్రత గాలికి!

- పాఠశాల వాహనాల్లో పరిమితికి మించి విద్యార్థుల తరలింపు
- అధికారుల పర్యవేక్షణపై తల్లిదండ్రుల ఆందోళన




మొగుడంపల్లి, అక్టోబర్ 8 (జనంసాక్షి): మండల కేంద్రంలోని వనిత మోడల్ ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల రవాణాపై అధికారుల పర్యవేక్షణ కొరవడిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాఠశాల వాహనాల్లో నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయని తల్లిదండ్రులు చెబుతున్నారు. వాహన సామర్థ్యానికి మించి చిన్నారులను ఎక్కించి తరలించడం వల్ల ప్రమాదాల ముప్పు పొంచి ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగితే విద్యార్థుల భద్రత ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే పాఠశాల వాహనాలను తనిఖీ చేసి, భద్రతా నిబంధనలు పాటిస్తున్నారా లేదా పరిశీలించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

- పెండింగ్ పనులు పూర్తి చేయాలి..
- రైతుల కరెంట్ సమస్య పరిష్కరించాలి..
- తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలి
- కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి, అక్టోబర్ 08 (జనంసాక్షి): సంగారెడ్డి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు రైతుల విద్యుత్ సమస్యలు, తాగునీటి ఇబ్బందులను పరిష్కరించాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కోరారు. గురువారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్‌తో ఎమ్మెల్యే భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పట్టణాలు, మండలాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, మౌలిక వసతుల కల్పన, వివిధ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై చర్చించారు.

**రైతుల విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి...**

నియోజకవర్గంలో విద్యుత్ కోతల కారణంగా రైతులు సాగు పనులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే తెలిపారు. కనీసం ఎనిమిది గంటల విద్యుత్ కూడా సక్రమంగా అందడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. రైతులకు అవసరమైన విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు.

**తాగునీటి సరఫరాకు ప్రాధాన్యత...**

నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఉన్నందున పరిశ్రమల అవసరాల కంటే ప్రజల తాగునీటి అవసరాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని చింతా ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. నీటి కొరత ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని, వేసవిలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.

**అంబేద్కర్ భవనాలు, బోర్‌వెల్స్ మంజూరు...**

నియోజకవర్గంలోని అవసరమైన ప్రాంతాల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవనాలను మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్న అత్యవసర గ్రామాల్లో బోర్‌వెల్స్ ఏర్పాటు చేయాలని గతంలో చేసిన విజ్ఞప్తిపై కలెక్టర్ స్పందించారు.



అత్యవసర గ్రామాల్లో రూ.21.50 లక్షల వ్యయంతో బోర్‌వెల్స్ మంజూరు చేసినట్లు తెలిపారు. దీంతో ఆయా గ్రామాల్లో తాగునీటి సమస్యకు కొంత ఉపశమనం లభించనుంది.

అలాగే నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనులను త్వరితగతిన పూర్తి చేసేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు కోతలపై రైతుల కన్నెర్ర!

- చండూర్ సబ్‌స్టేషన్ ముట్టడించిన రైతులు...
- 9-12 గంటల నిరంతర విద్యుత్ సరఫరాకు డిమాండ్
- సమస్య పరిష్కారం కాకుంటే పెద్దఎత్తున ధర్నాకు హెచ్చరిక





చిలప్ చేడ్, అక్టోబర్ 08 (జనంసాక్షి): పంట చేతికొచ్చే కీలక సమయంలో విద్యుత్ కోతలు, లో-వోల్టేజీ, ట్రిప్పింగ్ సమస్యలు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండలం చండూర్ గ్రామ రైతులు మంగళవారం విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు. వ్యవసాయానికి రోజుకు కనీసం 9 నుంచి 12 గంటలపాటు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

వరి పంటలు చివరి దశకు చేరుకున్న తరుణంలో సాగునీటి అవసరం అధికంగా ఉందని రైతులు తెలిపారు. అయితే విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడటంతో పాటు లో-వోల్టేజీ, ట్రిప్పింగ్ సమస్యలు తీవ్రంగా వేధిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వ్యవసాయ మోటార్లు సక్రమంగా పనిచేయకపోవడంతో పలుమార్లు మోటార్లు కాలిపోయి అదనపు ఆర్థికభారం పడుతోందని పేర్కొన్నారు. కరెంటు సరఫరా ప్రారంభమైన వెంటనే ట్రిప్పింగ్ కావడంతో పంటలకు సకాలంలో నీరు అందించలేకపోతున్నామని రైతులు వాపోయారు.

**ఫిర్యాదులు చేసినా పరిష్కారం లేదని ఆరోపణ...**

విద్యుత్ సమస్యలను ఇప్పటికే ఏఈ, ఏఈడీల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పూర్తిస్థాయిలో పరిష్కారం కాలేదని రైతులు ఆరోపించారు. పంట చివరి దశలో నీటి అవసరం ఎక్కువగా ఉన్నందున ప్రస్తుతం విద్యుత్ సరఫరాలో ఏర్పడే చిన్నపాటి అంతరాయం కూడా పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు.

**సమస్య పరిష్కారం కాకుంటే పెద్దఎత్తున ధర్నా...**

లో-వోల్టేజీ, ట్రిప్పింగ్, విద్యుత్ అంతరాయాలను తక్షణమే పరిష్కరించి వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందించాలని రైతులు డిమాండ్ చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే పెద్దఎత్తున ధర్నా చేపట్టి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యుత్ సమస్యల కారణంగా పంటలకు నష్టం వాటిల్లితే సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని రైతులు స్పష్టం చేశారు.

## చేయూత పెన్షన్ వెరిఫికేషన్‌లో పారదర్శకతకు పెద్దపీట

- DRDO సీహెచ్ శ్రీనివాస్‌రావు క్షేత్రస్థాయి తనిఖీలు





చిలప్‌చేడ్, అక్టోబర్ 7 (జనంసాక్షి): మెదక్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి (DRDO) సీహెచ్ శ్రీనివాస్‌రావు బుధవారం చిలప్‌చేడ్ మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ముందుగా మండల పరిషత్ కార్యాలయంలో VBG RAM G సిబ్బందితో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించి, ఆయా పనుల పురోగతి, ప్రభుత్వ పథకాల అమలు తీరుపై అధికారులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయడంతో పాటు ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అనంతరం మండల కేంద్రంలో 'చేయూత' పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి క్షేత్రస్థాయి పరిశీలన (వెరిఫికేషన్) చేపట్టారు. దరఖాస్తుదారుల అర్హతలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా పారదర్శకంగా వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అర్హత ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్, ప్రియాంక గాంధీల అరెస్టుకు నిరసనగా కాంగ్రెస్ ర్యాలీ, మహా ధర్నా

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం**






నారాయణఖేడ్, అక్టోబర్ 08 (జనంసాక్షి): కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టును నిరసిస్తూ ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ర్యాలీ, మహా ధర్నా కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జడ్పీటీసీలు,ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులతో పాటు పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్టులు, ప్రజాస్వామ్య హక్కులకు సంబంధించిన అంశాలపై పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు శాంతియుతంగా నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా ముందుకు రావాలని కోరారు.

## వృద్ధుల అనుభవం యువతకు మార్గదర్శకం



సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 8 (జనంసాక్షి): అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా సెర్ప్ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సమాఖ్య కార్యాలయంలో వృద్ధ మహిళా సంఘాల సభ్యులతో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు సంబంధించిన చట్టాలు, ఆరోగ్యం, కుటుంబంలో గౌరవం, వృద్ధాప్య సమస్యలపై అవగాహన కల్పించి వారిని సన్మానించారు. అదనపు డీఆర్‌డీఓ సూర్యారావు మాట్లాడుతూ వృద్ధుల అనుభవం, జ్ఞానం యువతకు మార్గదర్శకమని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. వృద్ధుల ఆరోగ్యం, సంక్షేమం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో సెర్ప్ ప్రత్యేక అధికారి సురేఖ, వివిధ శాఖల ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## మూల్యాంకన కేంద్రాన్ని పరిశీలించిన డీసీఈబీ కార్యదర్శి



కోహెడ, అక్టోబర్ 08 (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ నూతన విధానంలో భాగంగా 9వ తరగతి సమ్మేటివ్ అసెస్‌మెంట్-1 పరీక్ష పత్రాల మూల్యాంకనాన్ని మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కోహెడ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మూల్యాంకన కేంద్రాన్ని డీసీఈబీ కార్యదర్శి చక్రపాణి, సహాయకులు వీరేశం సందర్శించారు. ఇతర పాఠశాలల ఉపాధ్యాయులతో మూల్యాంకనం నిర్వహించే విధానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, కేంద్ర ఇన్‌చార్జ్ ఎండీ మహమూద్, ఉపాధ్యాయులు ఓదేలు, ధర్మారెడ్డి, రాజు, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# నీళ్లడిగిన రైతులపై కేసులు నమోదు చేస్తారా?

**రైతులపై నమోదైన కేసులను వెంటనే ఎత్తివేయాలి: మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి**



**వనపర్తి బ్యూరో, అక్టోబర్ 8 (జనంసాక్షి):** సాగునీరు లేక పొలాలు ఎండిపోతున్న పరిస్థితుల్లో జూరాల గేట్లు తెరిచి నీటిని విడుదల చేసిన రైతులపై రహస్యంగా కేసులు నమోదు చేయడాన్ని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. నీళ్లు ఇవ్వడం చేతకాక రైతులపై కేసులు పెట్టడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనమని ఒక ప్రకటనలో విమర్శించారు.జూరాల గేట్లు తెరిచారనే ఆరోపణలతో కృష్ణారెడ్డి, రాజు, కురుమూర్తి, గోపి, జబ్బార్, షరీఫ్, శేఖర్‌రెడ్డి, దేవేందర్, సమరసింహ, సద్దల భాను, వేణు, భాస్కర్, లక్ష్మణ్, నరేష్‌లపై నమోదైన కేసులను వెంటనే ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. డీఈతో ఫిర్యాదు చేయించి గత నెల 20న కేసు నమోదు చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. కర్ణాటక నుంచి నీటిని తీసుకొస్తామని చెప్పి ప్రజల సొమ్ముతో రెండు రోజుల పర్యటనకు వెళ్లిన మంత్రులు, ఎమ్మెల్యేల బృందం ఏమి సాధించిందని నిరంజన్‌రెడ్డి ప్రశ్నించారు. కర్ణాటక నుంచి నీళ్లు తీసుకురాలేకపోయినా, రైతులపై కేసులు పెట్టడం ఏమిటని నిలదీశారు.గతంలో ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పాలనలో విద్యుత్ బిల్లులు చెల్లించలేదన్న కారణంతో ఒక్క గట్టు మండలంలోనే రైతులపై సుమారు మూడు వేల కేసులు నమోదు చేశారని ఆయన గుర్తుచేశారు.
ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ నామరూపాలు లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం సాగునీరు అందించకుండా రైతుల పొలాలను ఎండబెట్టి, వారిపైనే కేసులు నమోదు చేస్తే కాంగ్రెస్ పార్టీకి అవే భస్మాసుర హస్తంగా మారడం ఖాయమని నిరంజన్‌రెడ్డి హెచ్చరించారు.

## కరెంటుకై కొట్లాట

- కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో రోడ్డెక్కిన రైతులు
- విద్యుత్ కోతలను నిరసిస్తూ ధర్నా రాస్తారోకో



**హత్నూర, అక్టోబర్ 8 (జనంసాక్షి):** విద్యుత్ కోతల కారణంగా చేతికొచ్చిన పంటలు ఎండుముఖం పడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రైతులు విద్యుత్ శాఖపై తిరుగుబాటుకు దిగారు. జాతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో గురువారం రైతులు రోడ్డెక్కారు. మండలంలోని కాసాల గ్రామ 12వ వార్డులోని పొట్టి శ్రీరాములు చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.
ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రధాన కూడలిలో సంగారెడ్డి నర్సాపూర్ రహదారిపై బైఠాయించి ధర్నా రాస్తారోకో నిర్వహించారు.పార్టీలకతీతంగా రైతులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.జై జవాన్ జై కిసాన్ అంటూ నినాదాలు చేశారు. అప్రకటిత విద్యుత్ కోతలతో పంటలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటివరకు కరెంటు కొరతతో ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వ్యవసాయ బోరు బావులకు నిరంతరాయంగా విద్యుత్‌ను సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జిన్నారం సిఐ రమణారెడ్డి పోలీసు బృందం భద్రతా చర్యలు చేపట్టారు.సమస్యను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని విద్యుత్ అధికారులు హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.
కార్యక్రమంలో రైతులు రాంచంద్రారెడ్డి, రవిందర్ నాయక్, సత్యనారాయణ, నాగ ప్రభు, మల్లారెడ్డి,శరత్ చంద్ర,ప్రభు కృష్ణ,ప్రభాకర్, నసీర్ అహ్మద్, నర్సింహా రెడ్డి, షకీల్, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల హక్కుల కోసం ఐక్య పోరాటం

- వీహెచ్‌పీఎస్ కొండాపూర్ మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**కొండాపూర్, అక్టోబర్ 8 (జనంసాక్షి):** వికలాంగుల హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలని వీహెచ్‌పీఎస్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ దేవరంపల్లి అశోక్ పిలుపునిచ్చారు. కొండాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ, మండలంలోని ప్రతి గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేసి, వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి వికలాంగుడికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.
**నూతన కమిటీ వివరాలు:** గౌరవ అధ్యక్షుడిగా డి. అశోక్, అధ్యక్షుడిగా అల్లంపల్లి వీరేశం (అనంతసాగర్), ఉపాధ్యక్షులుగా ఎం. రాములు (కోనాపూర్), ఎండీ. ముజీబ్ (మల్లేపల్లి), పెంటమ్మ (మనసంపల్లి) ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా మారేపల్లి నాగయ్య (తొగార్పల్లి), కార్యదర్శులుగా ప్రభాకర్ (మారేపల్లి), ఎల్లకొండ భువనేశ్వరి (తొగార్పల్లి), ఆకుల వెంకటేశం (మల్లేపల్లి) ఎంపికయ్యారు. సహాయ కార్యదర్శులుగా రాములు (కొండాపూర్), వెంకయ్య (మారేపల్లి), నర్సిములు (గుంతపల్లి), కార్యవర్గ సభ్యులుగా శేఖర్ (గోపులారం), సుధాకర్



(మందాపూర్), పాండు (సైదాపూర్) ఎన్నికయ్యారు. కమిటీ ఎన్నిక అనంతరం నాయకులు తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మండలంలోని అర్హులైన వికలాంగులందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేయడంతో పాటు సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి ఏఓ హరీష్ పవార్

**కంగ్టి, అక్టోబర్ 8 (జనంసాక్షి):** మండలంలోని ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి హరీష్ పవార్, ఏఈఓ స్వాతి రైతులకు సూచించారు.
గురువారం మండల పరిధిలోని ముకుంద్ నాయక్ తండాలో రైతులకు ఫార్మర్ ఐడీ ఆవశ్యకతపై అవగాహన కల్పించి, అక్కడికక్కడే రిజిస్ట్రేషన్లు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రైతు భరోసా, పీఎం కిసాన్, పంటల బీమా వంటి అన్ని పథకాలు రానున్న రోజుల్లో ఫార్మర్ ఐడీ ఉన్నవారికే వర్తిస్తాయన్నారు. కాబట్టి ప్రతి రైతు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకంతో తమ పరిధిలోని రైతు వేదికల్లో, వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించి త్వరగా రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని కోరారు.

## గర్భిణులు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



**కొండాపూర్, అక్టోబర్ 8 (జనంసాక్షి):** గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీడీపీఓ చంద్రకళ సూచించారు. గురువారం కొండాపూర్ మండలంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని, ముఖ్యంగా చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహారం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు.
కుటుంబ సభ్యులు గర్భిణులు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అనంతరం సంప్రదాయబద్ధంగా సీమంతం, అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించి, తల్లులు, చిన్నారులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అర్చన, పర్యవేక్షకులు, అంగన్‌వాడీ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు



**తూప్రాన్ అక్టోబర్ 8(జనంసాక్షి);** మున్సిపల్ కేంద్రమైన తూప్రాన్‌లో బతుకమ్మ సంబరాలు ప్రారంభమయ్యాయి గత మూడు రోజులుగా బొడ్డెమ్మ ను వేయగా ఈరోజు గురువారం రోజు బతుకమ్మ సంబరాలు ప్రారంభమయ్యాయి బతుకమ్మను అందమైన పూలతో అలంకరించి మహిళలందరూ మహంకాళి దేవాలయ ఆవరణలో ఆడుకున్నారు. బతుకమ్మ పాటలు సంబరాలు జరుపుకున్నారు.

## కోనాపూర్‌లో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**కొల్చారం, అక్టోబర్ 8 (జనంసాక్షి):** కొల్చారం మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు బాధితులకు గురువారం గ్రామ కాంగ్రెస్ నాయకుడు బండి మల్లేశం సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న దాసరి జోగమ్మ, దండు లలితలకు ఆర్థిక సహాయం అందించాలని కాంగ్రెస్ నాయకుడు మల్లేశం నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.
స్పందించిన రాజిరెడ్డి జోగమ్మకు రూ.24,000, లలితకు రూ.22,500 మంజూరు చేయించారు. సహాయం అందించిన నాయకులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### జగ్గారెడ్డి-నిర్మల దీక్షకు

## కొండాపూర్ కాంగ్రెస్ నేతల సంఘీభావం



**కొండాపూర్, అక్టోబర్ 8 (జనంసాక్షి):** ఓటు హక్కు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ ఢిల్లీలో చేపడుతున్న పోరాటానికి మద్దతుగా సంగారెడ్డిలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నిర్మల జగ్గారెడ్డి చేపట్టిన దీక్షకు కొండాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు. సంగారెడ్డి పాత బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కొనసాగుతున్న దీక్షా శిబిరాన్ని ఆత్మ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, పీఏసీఎస్ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు సందర్శించి మద్దతు ప్రకటించారు. ఓటర్ల జాబితాలో అవకతవకలు, ఓటుహక్కు పరిరక్షణ అంశాలపై రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌కు సంఘీభావం ప్రకటించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం జగ్గారెడ్డి–నిర్మల దంపతులు చేపట్టిన దీక్షకు తమ మద్దతు కొనసాగుతుందని స్పష్టం చేశారు.
కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై. ప్రభు, మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, గొల్లపల్లి పీఏసీఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మల్కాపూర్ సర్పంచ్ అనిల్, ఉపసర్పంచ్ ప్రవీణ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, గంగారం సర్పంచ్ అశోక్, తెర్పోల్ రాజు, ఎం.డి. మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిష్ణాపూర్‌లో అంగన్వాడీ టీచర్లకు ఘన సన్మానం





**కల్హేర్, అక్టోబర్ 08 (జనంసాక్షి):** బీజేపీ చేపట్టిన సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా కల్హేర్ మండలం క్రిష్ణాపూర్ గ్రామంలోని రెండు అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్ మిలాన్ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. బీజేపీ మండల అధ్యక్షుడు యెన్నం అనిల్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యం, విద్య, సంరక్షణలో అంగన్వాడీ సిబ్బంది సేవలు అభినందనీయమన్నారు. మండల ప్రధాన కార్యదర్శి బొమ్ముల అరవింద్ కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# వాంతులు చేసుకున్నా పట్టించుకోని సిబ్బంది

• కలెక్టర్‌కు తల్లిదండ్రుల ఫిర్యాదు



కొల్చారం, అక్టోబర్ 08 (జనంసాక్షి): కొల్చారం మండలంలోని పోతిరెడ్డిపల్లి తండాకు చెందిన దీప నర్సాపూర్ పట్టణ పరిధిలోని నారాయణపూర్ తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని దీపకు చెట్ల ఆకులు తినిపించారని ఆరోపిస్తూ ఆమె తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్‌కు ఫిర్యాదు చేశారు. దీప తరగతి గది శుభ్రం చేస్తుండగా స్టూల్ మరో విద్యార్థినికి తగిలిందని, దీనిని కారణంగా చూపి క్లాస్ టీచర్ శ్రీలత పనిష్మెంట్ పేరుతో బయటకు తీసుకెళ్లి చెట్ల ఆకులు తినిపించారని విద్యార్థిని ఆరోపించింది. అనంతరం వాంతులు చేసుకోవడంతో పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపింది. విద్యార్థిని'ని ఇంటికి తీసుకెళ్లి చికిత్స చేయించిన అనంతరం తల్లిదండ్రులు తిరిగి పాఠశాలకు తీసుకెళ్లారు. ఈ ఘటనపై టీచర్‌ను ప్రశ్నించగా తమతో అనుచితంగా మాట్లాడారని,**"ఎవరికీ చెప్పుకుంటావో చెప్పుకో"** అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారని తల్లిదండ్రులు ఆరోపించారు. టీచర్‌పై భయంతో తమ కుమార్తె పాఠశాలకు వెళ్లేందుకు ఇష్టపడటం లేదని తండ్రి సంతోష్‌కుమార్ తెలిపారు. పాఠశాలలోని పరిస్థితులను సమగ్రంగా విచారించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను విద్యార్థిని తల్లిదండ్రులు కోరారు .

## కరెంట్ కోసం రైతుల రాస్తారోకో



నిజాంపేట, అక్టోబర్ 8 (జనంసాక్షి): విద్యుత్ అంతరాయాలు, లో వోల్టేజీ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేస్తూ నిజాంపేటలో రైతులు రాస్తారోకో నిర్వహించారు. బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠ తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన నిరసనకు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి హాజరయ్యారు. రైతులతో కలిసి సబ్‌స్టేషన్ సమీపంలోని రామాయంపేట--సిద్దిపేట 765 డీజీ రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించామని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యుత్, యూరియా, పంటల కొనుగోలు, సాగునీటి సమస్యలపై రైతులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. లో వోల్టేజీ కారణంగా పొలాలకు నీరు అందడం లేదని, పంటలు కోత దశకు వస్తున్న సమయంలో విద్యుత్ సమస్యలు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు. రైతులకు వెంటనే 12 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. ఎస్సై రాజేష్ జోక్యం చేసుకుని రైతులతో మాట్లాడగా, విద్యుత్ శాఖ ఏడీఈ వచ్చి సమస్యపై వివరణ ఇచ్చారు. దీంతో రైతులు రాస్తారోకోను విరమించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అందె కొండల్ రెడ్డి, వొజ్జ కనకరాజు, మావురం రాజు, నగేష్, సంపత్, రంజిత్ గౌడ్, బాపు రెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సిబ్బందిని నిర్బంధించిన రైతులు



జోగిపేట, అక్టోబర్ 8 (జనంసాక్షి): సమయపాలన లేని విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రైతులు విద్యుత్ సిబ్బందిని గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్బంధించిన ఘటన గురువారం అందోల్ మండలం మాసానిపల్లిలో చోటుచేసుకుంది. వ్యవసాయానికి అవసరమైన సమయంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో పంటలు దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా సమస్యను వెంటనే పరిష్కరించి, వ్యవసాయానికి నిరంతరాయంగా విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు.

## పోషక ఆహారమే ఆరోగ్యానికి మేలు...

• బతుకమ్మను పేర్చి... బోనం ప్రదర్శించి



పాపన్నపేట, అక్టోబర్ 8 (జనంసాక్షి): పోషక విలువలు ఉన్నా ఆహారమే ఆరోగ్యానికి మేలని జిల్లా సంక్షేమాధికారిణి హేమభార్గవి,సీడీపీఓ వెంకటరమణ పేర్కొన్నారు. గురువారం పాపన్నపేట జూనియర్ కళాశాలలో పోషణ మాసంలో భాగంగా పోషకాహార మేళా నిర్వహించారు. విద్యార్థులు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు లభించే ఆహార పదార్థాలను తయారు చేశారు. వివిధ రకాల కూరగాయలతో బతుకమ్మను పేర్చారు. బోనంను ప్రదర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు,అధ్యాపకులు శ్రీనివాస్,సతీష్,సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గురుపీఠంలో భక్తుల ప్రత్యేక పూజలు



శివ్వంపేట, అక్టోబర్ 8 (జనంసాక్షి): మండలంలోని గూడూరు గ్రామ శ్రీ గురుపీఠంలో గురువారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లాతో పాటు జంట నగరాల నుంచి వచ్చిన భక్తులు శ్రీ దత్తాత్రేయ స్వామి, శ్రీ శిరిడి సాయిబాబాను దర్శించుకున్నారు. అభిషేకాలు, అర్చనలు, శతనామార్చన, భజనలు, హారతులు నిర్వహించారు. అనంతరం చిన్నగొట్టిముక్ల గ్రామానికి చెందిన కాంతారావు కుటుంబం భక్తులకు అన్నదానం చేసింది. ట్రస్ట్ చైర్మన్ పెద్దగాని శివకుమార్ గౌడ్, రమాదేవి దంపతులు పాల్గొని దాతల కుటుంబానికి ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



చిన్న శంకరం పేట, అక్టోబర్ 8 (జనంసాక్షి): మండలంలోని చందంపేట గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉషోదయ లేజర్ కమిటీ ఆసుపత్రి విజన్ తెలంగాణ ఫౌండేషన్ మేడ్చల్ వారి సహకారంతో చందంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరం సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. గ్రామంలోని వృద్ధులకు మహిళలకు తలనొప్పి మెడనొప్పి దగ్గర చూపు దూరం చూపు తదితర కంటి పరీక్షలు పరీక్షించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సంతోష్ కుమార్, ఉపసర్పంచ్ నర్సింలు పాలకవర్గం సభ్యులు, గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి



చిన్నశంకరంపేట, అక్టోబర్ 8 (జనంసాక్షి): మండల కేంద్రంలోని ఒకటో అంగన్వాడీలో పోషణమాసం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ మాలతి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గర్భిణులు సమతుల ఆహారం తీసుకుంటే తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ఈ సందర్భంగా పోషణ ప్రతిజ్ఞతో పాటు సామూహిక సీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. సర్పంచ్ చంద్రశేఖర్, సూపర్వైజర్ అంజమ్మ, అంగన్వాడీ సిబ్బంది, గర్భిణులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓటు నమోదు చేసుకోవాలి



చేర్యాల, అక్టోబర్ 08 (జనంసాక్షి): ఖమ్మం-వరంగల్-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు కోసం మండల పరిధిలోని అర్హులైన పట్టభద్రులు నమోదు చేసుకోవాలని సీపీఐ మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2023 అక్టోబర్‌కు ముందు డిగ్రీ పూర్తి చేసిన వారు ఓటు నమోదు కోసం ఆఫ్‌లైన్ లేదా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నవంబర్ 6 చివరి గడువు కావడంతో ప్రతి పట్టభద్రుడు బాధ్యతగా ఓటు హక్కు పొందాలని అన్నారు. డిగ్రీ సర్టిఫికెట్ లేదా ప్రొవిజనల్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఓటర్ ఐడీ వివరాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని, ఆఫ్‌లైన్ దరఖాస్తుల కోసం తహసీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.

## మునిగేపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



నిజాంపేట్, అక్టోబర్ 08 (జనంసాక్షి): నిజాంపేట్ మండలం మునిగేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ రేణుక దుర్గాప్రసాద్ లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు మంజూరు చేసి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇంకా కార్డులు అందని వారు గ్రామ పంచాయతీని సంప్రదించాలని సూచించారు. కార్డుల పంపిణీపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగారాం, వార్డు సభ్యులు, రేషన్ డీలర్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామీణ పారిశ్రామికవేత్తలకు ILEA రుణాలు అండ

• స్వయం ఉపాధి, వ్యాపార విస్తరణకు ఆర్థిక చేయూత



చిలప్‌చేడ్, అక్టోబర్ 8 (జనంసాక్షి): గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, స్వయం సహాయక సంఘాల (SHG) సభ్యులు చేపడుతున్న సూక్ష్మ వ్యాపారాలను అభివృద్ధి చేసేందుకు, కొత్తగా వ్యాపారాలు ప్రారంభించాలనుకునే గ్రామీణ పారిశ్రామికవేత్తలకు ILEA రుణాలు ఎంతో దోహదపడతాయని ట్రైనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం చిలప్‌చేడ్ మండల సమాఖ్యలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. స్వేప్ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వ్యాపార అవకాశాలను గుర్తించడం, ఆసక్తి ఉన్న వారికి అవసరమైన శిక్షణ అందించడం, వ్యాపార ప్రణాళిక రూపకల్పనలో మార్గదర్శకత్వం కల్పించడం జరుగుతోందన్నారు. వ్యాపారం ప్రారంభించేందుకు లేదా ఇప్పటికే ఉన్న వ్యాపారాన్ని విస్తరించేందుకు అవసరమైన పెట్టుబడిని సమకూర్చుకోవడంలో ILEA రుణాలు ఉపయోగకరంగా ఉంటాయని వివరించారు. ఈ రుణాల ద్వారా ముడిసరుకు కొనుగోలు, పరికరాలు-యంత్రాల సమకూర్చుకోవడం, వర్కింగ్ క్యాపిటల్, వ్యాపార విస్తరణ వంటి అవసరాలకు ఆర్థిక సహాయం పొందవచ్చన్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో చిన్న వ్యాపారాలు బలోపేతం కావడంతో పాటు మహిళలకు స్థిరమైన ఆదాయ మార్గాలు ఏర్పడతాయని తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగడంతో పాటు, తమ వ్యాపారాల ద్వారా ఇతరులకు కూడా ఉపాధి అవకాశాలు కల్పించవచ్చన్నారు. SHG సభ్యులు తమకున్న నైపుణ్యాలను వ్యాపార అవకాశాలుగా మలుచుకుని కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవడానికి రుణ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. "వ్యాపార ఆలోచనకు శిక్షణ.. వ్యాపార అభివృద్ధికి ఆర్థిక సహాయం.. కుటుంబానికి స్థిరమైన ఆదాయం" అనే లక్ష్యంతో సెర్ప్-స్వేప్ కార్యక్రమం ద్వారా గ్రామీణ పారిశ్రామికవేత్తలకు అవసరమైన మార్గదర్శకత్వం కొనసాగుతుందని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అర్హత, రుణ పరిమితి, వడ్డీ రేటు, తిరిగి చెల్లింపు కాలం, అవసరమైన పత్రాల వివరాల కోసం సంబంధిత సిబ్బంది, సిఆర్పి -ఈపి లు, బ్యాంకు అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం గౌరీ శంకర్, సీసీ లు పురుషోత్తం, వెంకటలక్ష్మి, భాగ్య, ఎంఎస్ఎ మానస, సీనియర్ సీఆర్పీ శివ, అంజలి, గ్రామ సంఘాల సహాయకులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావం.. తాగునీటికి ముందస్తు ప్రణాళిక

- **తాగునీటి ఎద్దడి ప్రాంతాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి**
- **అధికారులకు కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశం**

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 8 (జనంసాక్షి):** ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం, భూగర్భ జలాల లభ్యతలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున జిల్లాలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తాగునీటి సరఫరాపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

జిల్లాలో తాగునీటి సమస్యకు గురయ్యే గ్రామాలు, ఆవాసాలను ముందుగానే గుర్తించి, ఆయా ప్రాంతాల్లో నీటి వనరుల లభ్యతను అంచనా వేయాలని సూచించారు. బోర్‌వెల్స్, నీటినిల్వ ట్యాంకులు, పైప్‌లైన్లు, మోటార్ల పనితీరును పరిశీలించి, పనిచేయని వాటికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో కొత్త బోర్‌వెల్స్‌కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.

అత్యవసర పరిస్థితుల్లో నీటి సరఫరాకు అంతరాయం లేకుండా ట్యాంకర్లను ముందుగానే సిద్ధంగా ఉంచాలని, అవసరమైన చోట అద్దె ప్రాతిపదికన నీటి వనరులను వినియోగించుకునే ఏర్పాట్లు చేయాలని సూచించారు. పైప్‌లైన్ లీకేజీలను గుర్తించి వెంటనే అరికట్టాలని ఆదేశించారు.

తాగునీటి పనులను అత్యవసర, అత్యంత ప్రాధాన్యత, సాధారణ ప్రాధాన్యతగా విభజించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. సిర్గాపూర్, కంగ్టి, నాగల్‌గిద్ద, రాయికోడ్, వట్‌పల్లి, న్యాల్‌కల్, ఝరాసంగం మండలాల్లో తాగునీటి సమస్యకు గురయ్యే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.



గ్రామాల వారీగా నీటి లభ్యత, అవసరాలను నిరంతరం పర్యవేక్షిస్తూ మండల, పంచాయతీ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమస్య ఏర్పడిన తర్వాత స్పందించడం కాకుండా ముందస్తు చర్యలతో తాగునీటి ఎద్దడిని నివారించాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ రఘువీర్, మిషన్ భగీరథ గ్రిడ్ విజయలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ పాషా, డిప్యూటీ ఈఈలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## మహిళా ఎన్ఎస్‌యూఐ నాయకులపై దాడి యత్నం సిగ్గుచేటు

**సిద్దిపేట (జనంసాక్షి):** మహిళా ఎన్ఎస్‌యూఐ నాయకులపై బీజేపీ కార్యకర్తల దాడి యత్నాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు అంబేద్కర్ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించాయి. యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని, బీజేపీ నాయకులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం బీజేపీ కార్యాలయ ముట్టడికి యత్నించగా పోలీసులు అడ్డుకుని పవన్ కుమార్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ రాచకొండతో పాటు పలువురిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిరసనలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మృతిరాలి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన అనంతర ప్రశాంత్

**కొండపాక, అక్టోబర్ 8 (జనంసాక్షి):** కొండపాక మండలందమ్మకపల్లి గ్రామంలో చిలుముల యాదవ్వ అనారోగ్య కారణంగా చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న అనంతరం కొండపాక మండల మాజీ జడ్పీటీసీ అనంతుల ప్రశాంత్ మృతు రాలి కుటుంబం స్వయంగా వారి నివాస ప్రాంతానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం ఆ నిరుపేద కుటుంబానికి అందించడం జరిగిందని అనంత ప్రశాంత్ మాట్లాడుతూ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న మహిళకు రక్తదానం...

- **భాస్కరా సారీ స్వచ్ఛంద సంస్థ దాతృత్వం**



**బెజ్జంకి, అక్టోబర్ 8 (జనంసాక్షి):** మండల కేంద్రానికి చెందిన ఓ మహిళ గుండె సంబంధిత సమస్యతో కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. శుక్రవారం ఆమెకు శస్త్రచికిత్స జరగనున్న నేపథ్యంలో రక్తం అవసరం ఏర్పడింది. దీంతో మహిళ కుటుంబ సభ్యులు చీలాపూర్ గ్రామానికి చెందిన భాస్కరాచారి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు శనగొండ శ్రవణ్‌కుమార్‌ను సంప్రదిం చారు. దీంతో ఆయన వెంటనే స్పందించి చిలాపూర్ పల్లి గ్రామానికి చెందిన తిరుపతితో మాట్లాడి రక్తం ఇప్పించారు. ఆపద సమయంలో స్పందించి రక్తదానం చేసిన తిరుపతికి భాస్కరాచారి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు,మహిళ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి తనవంతు సహాయం చేయడం ఆనందంగా ఉంది అనీ అన్నారు. తనలాగే ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు.

## పారిశుధ్య కార్మికులకు దసరా కానుక అందజేసిన సర్పంచ్



**సిర్గాపూర్, అక్టోబర్ 8 (జనంసాక్షి):** సిర్గాపూర్ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న శానిటరీ సిబ్బందికి దసరా పండుగను పురస్కరించుకుని లయన్స్ క్లబ్ అందించిన నూతన వస్త్రాలను సర్పంచ్ శ్రీనివాసరావు గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్పర్సన్ రాజ్ కుమార్, జోన్ చైర్మన్ వెంకట్రావు, క్లబ్ అధ్యక్షుడు సాయి సంగమేశ్వర్ పాల్గొన్నారు. గ్రామ పరిశుభ్రతలో పారిశుధ్య కార్మికులు అందిస్తున్న సేవలు అభినందనీయమని, వారి కృషిని గుర్తించి ఈ చిన్న కానుక అందజేశామని వారు తెలిపారు.

# సంగారెడ్డి జిల్లాను క్షయ వ్యాధి రహితంగా తీర్చిదిద్దాలి

**ప్రతి గ్రామపంచాయతీలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి: అదనపు కలెక్టర్ పాండు**

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 8 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లాను క్షయ వ్యాధి రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ ఆర్. పాండు పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన టీబీ ముక్త్ భారత్ అభియాన్, జోష్ ఉన్నతస్థాయి జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.

క్షయ వ్యాధిని ముందస్తుగా గుర్తించడం, పరీక్షలు నిర్వహించడం, సత్వర చికిత్స అందించడం వంటి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామపంచాయతీలో క్షయ లక్షణాలు, పరీక్షలు, చికిత్స, నివారణ చర్యలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. పారిశుధ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ క్షయ నిర్మూలనలో యువతను భాగస్వాములను చేయాలని అన్నారు.



జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ కె. లలితా దేవి మాట్లాడుతూ, జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ముందస్తు గుర్తింపు, చికిత్స, నివారణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. 2026 సెప్టెంబర్ వరకు జిల్లాలో 1,750 క్షయ కేసులు నమోదయ్యాయని, బాధితులకు వైద్య సేవలు అందిస్తున్నట్లు వివరించారు. జిల్లాలో ఏడు ఎక్స్‌రే యంత్రాలు అందుబాటులో ఉండగా, జనవరి నుంచి సెప్టెంబర్ వరకు నిర్దేశిత లక్ష్యంలో 109 శాతం ఎక్స్‌రే వినియోగం సాధించినట్లు తెలిపారు.

నిక్షయ్ పోషణ్ యోజన ద్వారా క్షయ బాధితులకు బ్యాంకు ఖాతాల్లో ఆర్థిక సహాయం, పోషకాహార సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. క్షయ వ్యాధి ప్రమాదం అధికంగా ఉన్న 144 గ్రామాలను గుర్తించి నిక్షయ్ శిబిరాల ద్వారా పరీక్షలు నిర్వహించినట్లు



తెలిపారు. క్షేత్రస్థాయిలో అవగాహన కోసం ఎంపీడీవోల నేతృత్వంలో మై భారత్ స్వచ్ఛంద కార్యకర్తలు, ఎన్‌సీసీ విద్యార్థులతో జోష్ బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

సమావేశంలో జిల్లాలో గుర్తించిన 41 క్షయ రహిత గ్రామాలకు సంబంధించిన ధ్రువపత్రాలను అదనపు కలెక్టర్ ఎంపీడీవోలు, సర్పంచ్‌లకు అందజేశారు. స్వచ్ఛంద కార్యకర్తలు, ఎన్‌సీసీ విద్యార్థులకు కూడా ధ్రువపత్రాలు అందించి, క్షయ ముక్త్ భారత్ ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ సి.హెచ్. అరుణకుమారి, ఇతర అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## బాలవికాస వాటర్ ప్లాంట్ పు:న ప్రారంభం

- **వాటర్ క్యాన్లు పంపిణీ చేసిన మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి**



**నంగునూరు, అక్టోబర్ 8 (జనంసాక్షి):** గ్రామీణ ప్రజల ఆరోగ్య సంరక్షణలో శుద్ధమైన తాగునీటి ప్రాముఖ్యత ఎంతో కీలకమని, ప్రతీ ఒక్కరికీ రక్షిత మంచినీరు అందాలనే లక్ష్యంతోనే 'బాలవికాస' కేంద్రాల సేవలు కొనసాగుతున్నాయని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి అన్నారు.నంగునూరు మండలం అంక్షాపూర్ గ్రామంలో బాలవికాస కేంద్రాన్ని ఘనంగా పునఃప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, గ్రామస్తులకు ఉచితంగా వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీటిని అందించేందుకు బాలవికాస సంస్థ చేస్తోన్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బాలవికాస ప్రతినిధి బాలమోహన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మాయోజు పద్మ - బుచ్చివీరయ్య, గ్రామ పెద్దలు, యువకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యాదవ సంఘం మండల అధ్యక్షుడిగా నలువాల స్వామి యాదవ్



**బెజ్జంకి, అక్టోబర్ 8 (జనంసాక్షి):** మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన యాదవ సంఘం ఎన్నికల్లో వడ్లూరుకు చెందిన నలువాల స్వామి యాదవ్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు మామిండ్ల ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో 13 గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి యాదవ్ మాట్లాడుతూ యాదవుల ఐక్యత, అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. విద్య, వైద్యం, రాజకీయ రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు అందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల సద్వినియోగం



**నంగునూరు, అక్టోబర్ 8(జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధించాలని తిమ్మాయిపల్లి సర్పంచ్ చేర్యాల రాజు సూచించారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్‌లు, షూస్, టై, బెల్టులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ యాదగిరి, హెచ్ఎం సుశాంత్ కుమార్, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా చర్యలు

• **వెరిఫికేషన్ పారదర్శకంగా నిర్వహించాలి: అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**



**గోపాల్‌పేట, అక్టోబర్ 8 (జనంసాక్షి):** అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పెన్షన్ అందేలా వెరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం చాకల్‌పల్లి గ్రామంలో పెన్షన్ వెరిఫికేషన్, గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు.

అనంతరం పాపిగాని తండా సమీపంలోని బాలుర గిరిజన గురుకుల పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, భోజన నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా పరిషత్ సీఈఓ యాదయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ నోటీసులపై ఇక వేగం

- **అర్హులైన ప్రతి ఓటరుకు జాబితాలో చోటు**
- **పెండింగ్ నోటీసులు.. విచారణలు త్వరగా పూర్తి చేయాలి**
- **ఓటరు సవరణలో జాప్యం వద్దు**
- **ఎస్ఐఆర్ ప్రక్రియపై కలెక్టర్ ప్రతీక్ జైన్ కఠిన ఆదేశాలు**



**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 8 (జనంసాక్షి):** ఎస్ఐఆర్ నోటీసులపై ఇక వేగం స్పందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులకు సూచించారు.

ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ (ఎస్ఐఆర్-2026) ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి, అర్హత కలిగిన ప్రతి ఒక్క ఓటరుకు జాబితాలో చోటు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరం నుంచి అదనపు కలెక్టర్ సంగీతతో కలిసి ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఏఈఆర్ఓలు, మునిసిపల్ కమిషనర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్-2026 ప్రక్రియపై సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న నోటీసుల పంపిణీ, విచారణలను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్ణీత కాలపరిమితిలో ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఏఎస్‌డీడీ జాబితాను క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు, అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు జారీ చేసిన నోటీసులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని నిర్దేశిత ప్రామాణిక కార్యాచరణ విధానం ప్రకారం పరిశీలించి పరిష్కరించాలన్నారు.

బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి అవసరమైన వివరాలు, పత్రాలను సేకరించాలని, నిబంధనల ప్రకారం ఫారం-6, 7, 8 దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. అర్హులైన ఓటర్లకు జాబితాలో స్థానం కల్పించేలా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఏఈఆర్ఓలు, మునిసిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# బాలానగర్‌లో విద్యుత్ సమస్యలపై అధికారుల ప్రత్యక్షం!

**బాలానగర్, అక్టోబర్ 8 (జనంసాక్షి):** బాలానగర్‌లో ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పర్యటించి స్థానికులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యుత్ శాఖ సీఈ, ఎస్ఈ, డీఈ, ఏడీఈ, ఏఈలతో పాటు లైన్‌మెన్లు, ఇతర సిబ్బంది పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా పట్టణంలో పాత ఇనుప విద్యుత్ స్తంభాలను తొలగించడం, అవసరమైన ప్రాంతాల్లో కొత్త స్తంభాలు ఏర్పాటు చేయడం, అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడం, ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేయడం వంటి సమస్యలను స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ప్రమాదాలు జరగకుండా వ్యవస్థను సురక్షితంగా ఉంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.







గ్రామ సర్పంచ్ గుమ్మలా వెంకటేశ్వర రెడ్డి, వార్డు సభ్యులు అధికారులతో కలిసి ఆయా ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను వివరించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజాబాట కార్యక్రమం ద్వారా అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించడం, సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లడం వల్ల వాటి పరిష్కారానికి మార్గం సుగమమవుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, వైర్లకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడం ద్వారా ప్రజలకు మెరుగైన, సురక్షితమైన విద్యుత్ సేవలు అందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, సర్పంచ్, వార్డు సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డికి ఘన సన్మానం



**మహమ్మదాబాద్, అక్టోబర్ 08(జనంసాక్షి):** ఉమ్మడి గండీడ్ మండల పీఏసీఎస్ చైర్మన్ కమతం శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నంచర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు పెంటలి యాదయ్య, మాజీ ఎంపీపీ శాంతి రంగ్య,బి.సత్తయ్య,పెంటలి ఆనంద్,తదితరులు మహమ్మదాబాద్‌లోని ఆయన నివాసానికి చేరుకుని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కమతం శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనివాస్‌రెడ్డి, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## చిన్నారి మహా ఘనత



**పాపన్నపేట, అక్టోబర్ 8 (జనంసాక్షి):** మెదక్ జిల్లా పాపన్నపేట మండలం చీకోడ్ గ్రామానికి చెందిన చిన్నారి లింగంపల్లి సువిక్ష నందన మహా ఘనత సాధించింది. రెండు నెలల పదమూడు రోజుల వయసులోనే నిటారుగా ఉన్న స్థితిలో తలను పైకి ఎత్తడం,ఇరువైపులా తలను తిప్పడం వంటి ప్రత్యేక సామర్థ్యాన్ని ప్రదర్శించినందుకు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సంస్థ సువిక్ష నందన ప్రతిభను అధికారికంగా గుర్తించింది.

తల నియంత్రణ, మెడబలం, సమతుల్యత, సమన్వయం వంటి అంశాలను పరిగణలోకి తీసుకొంది. చిన్నారికి వరల్డ్ రికార్డు సర్టిఫికెట్, రికార్డు హోల్డర్ గుర్తింపు, మెడల్ ప్రత్యేక అవార్డు అందజేశారు. తల్లిదండ్రులు జనార్ధన్,రజిత వ్యవసాయ శాఖలో విస్తరణ అధికారులుగా విధులు నిర్వహిస్తున్నారు.

# టీబీ రహిత గ్రామంగా శానాయిపల్లి

• **కలెక్టరేట్‌లో ప్రశంసా పత్రం అందజేత**



**రేవల్లి, అక్టోబర్ 08 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దేశవ్యాప్త టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా రేవల్లి మండలంలోని శానాయిపల్లి గ్రామం టీబీ రహిత గ్రామంగా ఎంపికైంది. ఈ సందర్భంగా ఈ రోజు వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో జిల్లా వైద్యాధికారి శానాయిపల్లి గ్రామానికి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

గ్రామంలో గత ఏడాది కాలంగా ఒక్క టీబీ కేసు కూడా నమోదు కాకపోవడం, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఇంటింటి సర్వే చేసి టీబీ లక్షణాలున్న వారిని గుర్తించి, వారికి సకాలంలో వైద్యం అందించడం, టీబీ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి చర్యల వల్ల గ్రామం టీబీ రహితంగా నిలిచిందని వైద్యాధికారులు తెలిపారు.

గ్రామాన్ని టీబీ రహితంగా తీర్చిదిద్దినందుకు సర్పంచ్ కృష్ణయ్యను, వైద్య సిబ్బందిని జిల్లా అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. రేవల్లి మండలంలోని ఇతర గ్రామాలు కూడా శానాయిపల్లిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి భాస్కర్ నాయక్, మెడికల్ ఆఫీసర్ శివజ్యోతి, శానాయిపల్లి సర్పంచ్ మేకల కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి బాలరాజు, ఏఎన్ఎం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## డెంగీ బాధిత కుటుంబానికి బీజేపీ నేత ఆర్థికసాయం



**వనపర్తి బ్యూరో, అక్టోబర్ 8 (జనంసాక్షి):** వనపర్తి 8వ వార్డు బుడగ జంగాల కాలనీలో డెంగీతో మృతి చెందిన కొండపల్లి నందిని కుటుంబాన్ని బీజేపీ నాయకుడు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కష్టకాలంలో కార్యకర్తలకు, ప్రజలకు అండగా నిలవడం తమ బాధ్యతని తెలిపారు. బత్తిని మధు మాట్లాడుతూ డెంగీ నివారణకు అధికారులు పారిశుధ్య, దోమల నివారణ చర్యలు ముమ్మరం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల మక్తల్‌లో టాస్క్ కేంద్రం



**మక్తల్, అక్టోబర్ 08 (జనంసాక్షి):** కమీషనర్ కళాశాల విద్యాశాఖ సూచనల మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మఖ్తల్ లో తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఈ నారాయణగౌడ్ తెలిపారు. టాస్క్ యొక్క ప్రధాన లక్ష్యం అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలను, కంప్యూటర్ నైపుణ్యాలను, విశ్లేషణాత్మక, ఆప్టిట్యూట్ నైపుణ్యాలను అబివృద్ధి చేయడం.

దీనిద్వారా ప్రభుత్వ డిగ్రీకళాశాల లోని విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగు పరచడం, వారికే విభిన్నమైన కెరీర్ మార్గాలను అందించడం జరుగుతుందని తెలిపారు.

## కల్లుగీతా సహకార సంఘాల జిల్లా కమిటీ కో కన్వీనర్‌గా మట్ట మదన్ గౌడ్



**వెల్దండ, అక్టోబర్ 08 (జనంసాక్షి):** కల్వకుర్తి పట్టణం విద్యానగర్ లోని యూటీఎఫ్ భవన్‌లో గురువారం రోజు జరిగిన జిల్లా కల్లుగీత సహకార సంఘాల అధ్యక్షుల సమావేశంలో వెల్దండ మండల కేంద్రానికి చెందిన మట్ట మదన్ గౌడ్‌ను జిల్లా సమన్వయ కమిటీ కో-కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కల్లుగీత సహకార సంఘాల సమన్వయం, కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయనున్నట్లు మదన్ గౌడ్ తెలిపారు.మట్ట మదన్ గౌడ్‌కు పలువురు అభినందనలు తెలిపారు.

## గ్రామ అభివృద్ధి, మహిళా సాధికారతే లక్ష్యం

### జకినాలపల్లి సర్పంచ్ శేఖర్ యాదవ్



**ఊర్కొండ, అక్టోబర్ 8 (జనంసాక్షి):** గ్రామ అభివృద్ధి, మహిళా సాధికారతే తన లక్ష్యమని జకినాలపల్లి సర్పంచ్ కదిరే శేఖర్ యాదవ్ తెలిపారు. ఊర్కొండ మండలంలోని జకినాలపల్లిలో నిర్మిస్తున్న మహిళా సమాఖ్య భవనానికి గురువారం స్లాబ్ పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఈ భవనం మహిళల ఆర్థికాభివృద్ధికి, సమావేశాల నిర్వహణకు ఉపయోగపడుతుందన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యత పాటిస్తూ, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పోలే రాజశేఖర్, వార్డు సభ్యులు, మహిళా సంఘం అధ్యక్షురాలు మమత రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న రేవంత్

## ప్రభుత్వంపై బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి ధ్వజం



**వనపర్తి బ్యూరో, అక్టోబర్ 8 (జనంసాక్షి):** రాష్ట్రంలోని గురుకులాలు, ప్రభుత్వ హాస్టళ్లు విద్యార్థుల చావులకు వేదికలుగా మారుతున్నాయని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు, నాసిరకం సరుకులు సప్లై చేసే డీలర్ల మధ్య కుదిరిన అక్రమ ఒప్పందాల వల్లే పేద విద్యార్థుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందని బిఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెబ్బేరు పాలిటెక్నిక్ కాలేజీలో కలుషిత ఆహారం తిని 46 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలైన ఘటనపై బిఆర్ఎస్ వనపర్తి జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీధర్ ,బిఆర్ఎస్వి జిల్లా కన్వీనర్ హేమంత్ ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపు 18 సార్లు గురుకులాలు, హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరిగాయంటే ఈ పాలన ఎంత ఘోరంగా ఉందో అర్థమవుతోంది. ఒక్క వనపర్తి జిల్లాలోనే రేవల్లి గురుకుల, అమరచింత కేజీబీవీ, బుద్ధారం గురుకుల, కొత్తకోట గురుకుల, ఇప్పుడు పెబ్బేరు పాలిటెక్నిక్... ఇలా వరుసగా సంఘటనలు జరుగుతున్నా ప్రభుత్వంలో చలనం లేకపోవడం సిగ్గుచేటు.

ప్రజాప్రతినిధులు, అధికారుల అండదండలతోనే కాంట్రాక్టర్లు కుళ్లిన, నాసిరకం సరుకులను హాస్టళ్లకు సరఫరా చేస్తున్నారు. కమిషన్ల కక్కుర్తితో విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తారా? అని నిలదీశారు. పదేళ్ల కేసీఆర్ సంక్షేమ పాలనలో గురుకులాలు, హాస్టళ్లలో నాణ్యమైన సన్నబియ్యం, పౌష్టికాహారాన్ని అందించి దేశానికే ఆదర్శంగా నిలిపామని, కానీ నేడు కాంగ్రెస్ హయాంలో కనీసం తిండి కూడా పెట్టలేని దౌర్భాగ్య స్థితి దాపురించిందని ధ్వజమెత్తారు. నాసిరకం ఆహార పదార్థాలు సప్లై చేస్తున్న కాంట్రాక్టర్ల కాంట్రాక్టులను వెంటనే రద్దు చేసి, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నాయకులు సూర్యావంశం గిరి, హలీమ్ మరియు ఇతర ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆరోపణలు పూర్తిగా నిరాధారం

- మక్తల్ మున్సిపాలిటీ పాలకవర్గం



**మక్తల్, అక్టోబర్ 08 (జనంసాక్షి):** మక్తల్ మున్సిపాలిటీ పాలకవర్గంపై బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి చేసిన ఆరోపణలను మక్తల్ మున్సిపాలిటీ చైర్మన్ వాకిటి మానస హన్మంతు, వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 16 వార్డులలో పారిశుద్ధ్య పనులు చేయకుండానే డబ్బులు డ్రా చేశారనడం పూర్తిగా అవాస్తవం. ప్రతి వార్డుకు రొటీన్‌గా కేటాయించే పద్ధతిలోనే లక్ష రూపాయలు కేటాయించి, వార్డు ప్రజల సమక్షంలో బహిరంగంగా పనులు నిర్వహించడం జరిగింది. ముళ్ల చెట్లు, మురుగు కాలువలను తీయించిన ఫోటోలు కావాలంటే ఎప్పుడైనా చూసుకోవచ్చని తెలిపారు. ఔట్‌సోర్సింగ్‌లో 12 మంది వద్ద లక్ష నుండి రెండు లక్షలు వసూలు చేశారనడంలో ఎలాంటి నిజం లేదు. మక్తల్ మున్సిపాలిటీలో అసలు ఔట్‌సోర్సింగ్ పోస్టులే లేవు. కేవలం 12 మంది డైలీ లేబర్‌ను రోజుకు రూ. 400 కూలి చొప్పున కొన్ని రోజులకు మాత్రమే తీసుకోవడం జరిగింది. రోజు పనికి వస్తేనే డబ్బులు వచ్చే డైలీ లేబర్ ఎవరైనా రెండు లక్షలు ఇవ్వగలరా అని మాజీ ఎమ్మెల్యేను ప్రశ్నించారు. మురికి కాలువలు, చెత్త ఎత్తే పని కావడంతో ఎవరూ ముందుకు రాకపోగా, ఆర్థిక స్తోమత లేని పేద మహిళలను మాత్రమే పనులకు తీసుకోవడం జరిగిందని స్పష్టం చేశారు.

గత మున్సిపల్ ఎన్నికల్లో మక్తల్ ప్రజలు మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పై ఉన్న నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను, 12 మంది కౌన్సిలర్లను అత్యధిక మెజారిటీతో గెలిపించారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని జీర్ణించుకోలేక, ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవలేని అసమర్థతతోనే మాజీ ఎమ్మెల్యే లేనిపోని నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

ప్రస్తుతం మక్తల్ మున్సిపాలిటీ గతంలో కంటే మరింత పరిశుభ్రంగా ఉంది. ప్రతి వార్డు కౌన్సిలర్ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నారు. మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి నేర్పించిన క్రమశిక్షణతో, అవినీతికి తావులేకుండా, పూర్తిగా పారదర్శకంగా ప్రజలకు సేవ చేయడమే మా లక్ష్యం అన్నారు. మాజీ ఎమ్మెల్యే కి మా విజ్ఞప్తి ఒక్కటే రాజకీయాలకు అతీతంగా మక్తల్ పట్టణ అభివృద్ధికి సహకరించండి. పాలకవర్గంపై బురదజల్లే ప్రయత్నం చేస్తే ఆ బురద తిరిగి మీపైనే పడుతుంది. ఆరోపణలు చేసే ముందు మీ హయాంలో మీ పార్టీ నాయకులు చేసిన అవినీతిపై ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి రాజకీయ విమర్శలు మాని అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# ఎంబీబీఎస్ విద్యార్థినులకు సోషల్ రెస్పాన్సిబిలిటీ టీం చేయూత



**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 8 (జనంసాక్షి):** ర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఇద్దరు ఎంబీబీఎస్ విద్యార్థినులకు సోషల్ రెస్పాన్సిబిలిటీ టీం ఆర్థిక సహాయం అందించింది. ఆంధ్రప్రదేశ్‌లోని చనుగొండ్ల గ్రామానికి చెందిన కీర్తి నీట్‌లో 436 మార్కులు సాధించి కర్నూలు విశ్వభారతి మెడికల్ కాలేజీలో, గద్వాల మండలం శెట్టి ఆత్మకూరుకు చెందిన దీపిక 396 మార్కులతో సీఎంఆర్ మెడికల్ కాలేజీలో సీట్లు సాధించారు. ఒక్కొక్కరికి రూ.32,500 చొప్పున చెక్కులు అందించి సన్మానించారు. గద్వాల స్మృతివనంలో జరిగిన కార్యక్రమంలో టీం సభ్యులు పాల్గొన్నారు. సహాయానికి విద్యార్థినులు కృతజ్ఞతలు తెలిపారు.

# 11 నుంచి వాసవి దేవి నవరాత్రి ఉత్సవాలు



**మల్దకల్, అక్టోబర్ 8 (జనంసాక్షి):** ఆదిశిలా క్షేత్రం మల్దకల్‌లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ఈ నెల 11 నుంచి 20వ తేదీ వరకు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య సంఘం నాయకులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, పూజలు, హోమాలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించనున్నారు. 11న బాలా త్రిపుర సుందరీ దేవి, 12న గాయత్రీ దేవి, 13న అన్నపూర్ణాదేవి, 14న కాత్యాయనీ దేవి, 15న లలితాదేవి, 16న ధనలక్ష్మి దేవి, 17న సరస్వతీ దేవి, 18న దుర్గాదేవి, 19న మహిషాసురమర్దిని, 20న వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అలంకారాల్లో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు.

పెబ్బేరు చైతన్య ఆచార్యులు, జోషి రవిఆచారి, ప్రద్యుమ్న ఆచారి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించనున్నారు. భక్తులు సంప్రదాయ దుస్తులతో హాజరై ఉత్సవాల్లో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమ వివరాలను ఆర్యవైశ్య పట్టణ, మండల సంఘాల అధ్యక్షులు మనసాని నాగరాజు, ఇల్లూరి గంగాధర తదితర కమిటీ ప్రతినిధులు వెల్లడించారు.

# టిబీ నిర్మూలన గ్రామంగా చీర్కపల్లి ఎంపిక



**రేవల్లి, అక్టోబర్ 8 (జనంసాక్షి):** టిబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా చీర్కపల్లి గ్రామం క్షయ వ్యాధి నిర్మూలనలో మెరుగైన ఫలితాలు సాధించి టిబీ నిర్మూలన గ్రామంగా ఎంపికైంది. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ చేతుల మీదుగా సర్పంచ్ పగుడాల రవి ప్రశంస పత్రం అందుకున్నారు. గ్రామంలో టిబీపై అవగాహన, అనుమానిత కేసుల గుర్తింపు, వైద్య సేవల కల్పనకు కృషి చేసిన ఆరోగ్య సిబ్బందికి సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.

# గ్రామాల్లో అంగన్‌వాడీ, పాఠశాలల తనిఖీ





**నవాబుపేట, అక్టోబర్ 8 (జనంసాక్షి):** ఇప్పటూరు గ్రామపంచాయతీ పరిధిలోని గోవాన్‌పల్లి, చౌటపల్లి గ్రామాల్లో గురువారం అధికారులు, ప్రజాప్రతినిధులు పర్యటించారు. గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసి వాటి పనితీరు, పిల్లలకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం పారిశుద్ధ్య మెరుగుదల, భూగర్భ జలాల పెంపే లక్ష్యం గా కమ్యూనిటీ ఇంకుడు గుంతల నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామ సమగ్ర అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల సహాయ కార్యక్రమ అధికారి, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.

# అవసలోనిపల్లిలో ఎమ్మెల్సీ ఓటరు నమోదు



**మక్తల్, అక్టోబర్ 8 (జనంసాక్షి):** ఉట్కూరు మండలం అవసలోనిపల్లిలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని బీజేపీ రాష్ట్ర నాయకుడు, మక్తల్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి డాక్టర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి పరిశీలించారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కార్యకర్తలకు సూచించారు. గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు తన సొంత నిధులతో హైమాస్ట్ లైట్ ఏర్పాటుకు భూమిపూజ చేశారు. దసరాలోపు పనులు పూర్తిచేసి గ్రామానికి అంకితం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని కృతజ్ఞతలు తెలిపారు.

# బీఎఫ్ఎస్ఐ రంగంలో విస్తృత కెరీర్ అవకాశాలు

## నకిలీ పెట్టుబడి యాప్‌లతో జాగ్రత్త: ప్రిన్సిపాల్ డా. పి. రాములు



నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 8 (జనంసాక్షి): బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా రంగాల్లో విస్తృత ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకుంటే ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవచ్చని పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. రాములు అన్నారు.

బిజినపల్లి మండలం పాలెంలోని కళాశాలలో గురువారం వాణిజ్య శాస్త్ర విభాగం, కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో, ఐక్యూఏసీ సహకారంతో బీఎఫ్ఎస్ఐ రంగంలోని కెరీర్ అవకాశాలు, నైపుణ్యాల అభివృద్ధిపై జాతీయ స్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు.

పాలమూరు యూనివర్సిటీ వాణిజ్య శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. కె. రాజ్ కుమార్ బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా రంగాల్లో ఉద్యోగ అవకాశాలను వివరించారు. విద్యార్థులు తమ ఆసక్తులు, సామర్థ్యాలకు అనుగుణంగా కెరీర్‌ను ఎంచుకోవాలని సూచించారు. అదే యూనివర్సిటీ విభాగాధిపతి డా.ఎం.అనురాధ రెడ్డి మాట్లాడుతూ కమ్యూనికేషన్, డిజిటల్ పరిజ్ఞానం, విశ్లేషణాత్మక ఆలోచన, సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు.

ప్రిన్సిపాల్ డా. రాములు మాట్లాడుతూ పెట్టుబడుల్లో లాభాలతో పాటు నష్టాలూ ఉంటాయని, సరైన అవగాహన లేకుండా పెట్టుబడులు పెట్టవద్దని సూచించారు. తక్కువ సమయంలో అధిక లాభాలంటూ ఆకర్షించే నకిలీ పెట్టుబడి యాప్‌లు, ఆన్‌లైన్ పథకాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పెట్టుబడికి ముందు వాటి విశ్వసనీయతను పరిశీలించాలని హెచ్చరించారు.

డిజిటల్ బ్యాంకింగ్, ఫైనాన్షియల్ టెక్నాలజీ, కృత్రిమ మేధస్సు, డేటా విశ్లేషణ, సైబర్ భద్రత వంటి అంశాలపైనా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషిచేస్తా

• యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు జెట్టి హరికృష్ణ



ఉర్కొండ అక్టోబర్ 08 (జనంసాక్షి): కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని ఉర్కొండ మండల పరిధిలో ఇప్ప పహాడ్ గ్రామనికి చెందిన పార్టీ యువ నాయకులు జెట్టి హరికృష్ణ అన్నారు.

ఉర్కొండ మండలంలోని ఇప్ప పహాడ్ గ్రామానికి చెందిన జెట్టి హరి కృష్ణను కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నాయకునిగా సేవలందించి నందుకు గాను యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షునిగా ఎన్ని కయ్యారు. ఈ సందర్భంగా జెట్టి హరికృష్ణ మాట్లాడుతూ నా నియ మానికి సహకారం అందించిన జడ్చర్ల శాసన సభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డికి,ఉర్కొండ మండల బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మదారం మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డికి ,యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డికి మండల అధ్యక్షులు అయూబ్ పాషా కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నికకు సహకరించిన మండల యువజన కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు కార్య కర్తలు, తోటి మిత్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

### ప్రతి ఒక్కరి ప్రయాణం భిన్నమే.. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి: జిల్లా కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట జిల్లా బ్యూరో, అక్టోబర్ 8(జనంసాక్షి): విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకుంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక సూచించారు. గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి దసరా, బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని, కళాశాల రోజులను గుర్తు చేసుకోవడం ఎంతో సంతోషాన్నిచ్చిందని పేర్కొన్నారు. కళాశాల జీవితం చదువుకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, నైపుణ్యాల అభివృద్ధికి ఉపయోగపడాలని కలెక్టర్ అన్నారు. విద్యార్థులు తమ ఆసక్తులు, సామర్థ్యాలను గుర్తించి, వాటికి అనుగుణంగా లక్ష్యాలను ఎంచుకోవాలని సూచించారు. సమస్యల పరిష్కారం, కమ్యూనికేషన్, పబ్లిక్ స్పీకింగ్ వంటి నైపుణ్యాలను విద్యార్థి దశలోనే అభివృద్ధి చేసుకోవాలన్నారు. కళాశాలలో గడిపే రెండు, మూడు సంవత్సరాలు భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకునే సమయమని తెలిపారు.

సివిల్ సర్వీసెస్, యూపీఎస్సీ, వైద్యం, చార్టర్డ్ అకౌంటెన్సీ, సైన్స్ తదితర రంగాల్లో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. ఒకే తరగతి గదిలో చదివిన విద్యార్థులు భవిష్యత్తులో వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని, వారి నిర్ణయాలు, నైపుణ్యాలే విజయానికి దోహదపడ తాయని అన్నారు. ప్రతి ఒక్కరి జీవన ప్రయాణం భిన్నంగా ఉంటుందని, ఇతరులతో తమను పోల్చుకోవద్దని కలెక్టర్ సూచించారు. కొందరు త్వరగా విజయం సాధిస్తే, మరికొందరు ఆలస్యంగా సాధించవచ్చని, లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయడమే ముఖ్యమన్నారు. కుటుంబ బాధ్యతల అనంతరం కూడా పోటీ పరీక్షలు రాసి ఉన్నత ఉద్యోగాలు సాధించిన వారు ఎందరో ఉన్నారని గుర్తుచేశారు.

సాంకేతికత ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవకాశాలను తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలని, కొత్త విషయాలను నేర్చుకుంటూ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని తెలిపారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ, క్రమశిక్షణతో చదువుకోవాలని, ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులతో కలిసి బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ మంజుల, కళాశాల ప్రిన్సిపల్ మెర్సీ వసంత, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలందించడంలో పోలీస్-మీడియా సమన్వయం కీలకం

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



నారాయణపేట జిల్లా బ్యూరో అక్టోబర్ 8(జనంసాక్షి): ప్రజలకు మెరుగైన సేవల దించడంలో పోలీస్-మీడియా సమన్వయం కీలకం అని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపి ఎస్ పేర్కొన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని శాసనపల్లి రోడ్‌లో గల లక్ష్మి బ్యాంకెట్ హాల్‌లో గురువారం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీస్, ప్రెస్ గెట్ టు గెదర్ కార్యక్రమా నికి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు శాఖతో పాటు ప్రజలకుసేవలందించడంలో మీడియా కూడా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రజా స్వామ్యంలో మీడియా నాలుగో స్తంభంగా, వాచ్ డాగ్ గా పనిచేస్తూ ప్రభుత్వ శాఖలు, అధికారులు ప్రజలకు అందించాల్సిన సేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకువెళు తుందని పేర్కొన్నారు.

పోలీసులు, మీడియా మధ్య పరస్పర సహకారం, సమన్వయం ఎంతో అవ సరమన్నారు. పోలీసు శాఖలో రోజువారీ విధుల్లో ఎదురయ్యే సమస్యలు, లోపాలను మీడియా నిర్మాణాత్మకంగా సూచిం చడం ద్వారా వాటిని సరిదిద్దుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే పోలీసు శాఖ లక్ష్యమని, ఇందుకు మీడియా సహకారం అవసరమన్నారు.ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెంపొందించడంలో మీడియా పాత్ర ముఖ్య మైనదని ఎస్పీ అన్నారు. పోలీసులపై ప్రజలకు విశ్వాసం ఉన్నప్పుడే నేరాల నియంత్రణతో పాటు సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకు రావడంలో ప్రజలు ముందు కు వస్తారని తెలిపారు. పోలీసు-ప్రజల మధ్య విశ్వాసం,సత్సంబంధాలను పెంపొందించేందుకు మీడియా వారధిగా పని చేస్తోందన్నారు. కరోనా సమయంలో పోలీసుల తో పాటు వైద్యులు, మీడియా ప్రతి నిధులు ప్రజలకు సేవలందించేందుకు ముందుండి పనిచేశారని ఎస్పీ గుర్తు చేశారు. మీడియా సేవలను కూడా అత్యవసర సేవల్లో భాగంగా గుర్తించిన పరిస్థి తులను ఆయన ప్రస్తావిం చారు.నారాయణపేట జిల్లా లో గత ఏడాది కాలంగా పోలీసు శాఖ చేపట్టిన కార్యక్రమాలు, శాంతిభద్ర తల పరిరక్షణలో పోలీసు సిబ్బంది చేసిన కృషిని ఆయన అభినందించారు. జిల్లా పోలీసు శాఖలోని ప్రతి అధికారి, సిబ్బంది రాత్రింబవళ్లు విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవ లందిస్తున్నారని తెలిపారు. పోలీసు శాఖ విజయాలు ఏ ఒక్కరి కృషి ఫలితం కాదని, ప్రతి ఒక్కరి సమిష్టి కృషి తోనే సాధ్యమవుతాయని పేర్కొన్నారు.పోలీసు శాఖ కు మీడియా అందిస్తున్న సహకారానికి ఎస్పీ డాక్టర్ వినీత్ కృతజ్ఞతలు తెలి పారు. భవిష్యత్‌లోనూ ఇదే విధమైన సహకారం, సమన్వయంతో పనిచేస్తూ నారాయణపేట జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కలిసి ముందుకు సాగుదా మని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీలు నల్లపు లింగయ్య, మహేశ్, డీఎస్బీవో రషీద్, వివిధ జర్నలిస్టు సంఘాల సభ్యులు, ప్రింట్/ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతి నిధులు, జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## కడ్పల్‌కు మరోసారి టీబీ ముక్త్ భారత్ సిల్వర్ అవార్డు



సిర్గాపూర్, అక్టోబర్ 8 (జనంసాక్షి): సిర్గాపూర్ మండలంలోని కడ్పల్ గ్రామ పంచాయతీ మరో సారి ప్రతిభ చాటింది. కేంద్ర ప్రభుత్వ టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామానికి సిల్వర్ అవార్డు లభించింది. సంగారెడ్డిలో బుధ వారం నిర్వహించిన జిల్లాస్థాయి అవార్డుల కార్య క్రమంలో అదనపు కలెక్టర్ చేతుల మీదుగా సర్పంచ్ మల్లాగారి విమల విట్టల్ రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్ అవార్డును అందుకున్నా రు. గత రెండేళ్లుగా ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి క్షయ అనుమానితులను గుర్తించి చికిత్స అందేలా కృషి చేశారు. గ్రామ ప్రజలు, వైద్య సిబ్బంది సమిష్టి కృషితో ఈ ఘనత సాధించామని సర్పంచ్ తెలిపారు. భవిష్యత్తులో గోల్డ్ అవార్డు సాధిస్తామని ఆమె పేర్కొన్నారు.

## యువత పొదుపు అలవాటును పెంపొందించుకోవాలి

• లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివకుమార్




వనపర్తి, అక్టోబర్ 8 (జనంసాక్షి): యువత చిన్న వయస్సు నుంచే పొదుపు అలవాటును పెంపొం దించుకోవడంతో పాటు బ్యాంకింగ్ సేవలను సురక్షితంగా వినియోగించుకోవాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివకుమార్ సూచించారు.

వనపర్తి యూనియన్ బ్యాంక్ క్లస్టర్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్కాలర్స్ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో గురువారం నిర్వహించిన 'యూనియన్ యువ కనెక్ట్-బ్యాంకింగ్ ఫర్ యూత్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు పొదుపు, డిపాజిట్లు, రుణాలు, బీమా, కేంద్ర ప్రభుత్వ పథకాలు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించారు. యూనియన్ ఈజ్, వీసీబీడీసీ యాప్ వినియోగంతో పాటు ఆర్థిక అక్షరాస్యత ప్రాధాన్యతను వివరించారు. స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి ఆర్ఎస్ఈటీఐ అందించే శిక్షణ కార్యక్రమాలను తెలియజేశారు.

## భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం 'బ్లాక్ డే'

### ఓట్ చోరీకి వ్యతిరేకంగా పోరాడుతున్న నేతలపై దౌర్జన్యాన్ని ఖండించిన డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్



మహబూబ్‌నగర్ అర్బన్, అక్టోబర్ 8 (జనం సాక్షి): ఓట్ చోరీకి వ్యతిరేకంగా పోరాడుతున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, ఇండియా కూటమి నాయకులపై దౌర్జన్యం, లాఠీచార్జ్‌ను నిరసిస్తూ మహబూబ్‌నగర్ తెలంగాణ చౌరస్తాలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో 'భారత ప్రజా స్వామ్యానికి బ్లాక్ డే' కార్యక్రమాన్ని నిర్వహిం చారు. టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, డీసీసీ అధ్యక్షుడు అంగంపల్లి సంజీవ్ ముదిరాజ్ పిలుపుతో నిర్వహించిన ఈ నిరసనకు ఆయన అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని, దానిని పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. ప్రజల ఓటు హక్కుకు భంగం కలిగించే చర్యలను కాంగ్రెస్ పార్టీ సహించదని స్పష్టం చేశారు.

'ఓట్ చోరీ'పై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులపై లాఠీచార్జ్ చేయడం, దౌర్జన్యానికి పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శిం చారు. రాహుల్ గాంధీ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేస్తున్న పోరాటానికి దేశవ్యాప్తంగా ప్రజ ల మద్దతు ఉందని తెలిపారు. ఎన్నికల వ్యవస్థ పై ప్రజల్లో వ్యక్తమవుతున్న అనుమానాలకు సమాధానాలు చెప్పాల్సిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ప్రతిపక్ష నాయకులపై దాడులకు పాల్పడటం సరికాదని అన్నారు. ప్రజాస్వామ్య సంస్థలను బలోపేతం చేయడం, రాజ్యాంగ విలువలను కాపాడటం, ప్రతి ఓటుకు గౌరవం కల్పించడం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు. 'ఓటు మన హక్కు - ప్రజాస్వామ్యం మన బాధ్యత' అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ బాలకోటి, డీసీసీ కమిటీ సభ్యులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, మినాజుద్దీన్, రాములు యాదవ్, కలీమ్, టీపీసీసీ అధికార ప్రతినిధి జాహిద్ అక్తర్, కాంగ్రెస్ నాయకులు వినోద్ కుమార్, వెంకటేష్, టౌన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీ, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆవేజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ డయాగ్నోస్టిక్, స్కానింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఇష్టారాజ్యంగా నడుస్తున్న ప్రైవేట్ డయాగ్నోస్టిక్, స్కానింగ్ సెంటర్లపై డీఎంహెచ్‌వో అధికారులు తక్షణమే తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండపల్లి రాము డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లు కుమ్మక్కై పేద ప్రజలను దోచుకుంటున్నాయని ఆరోపించారు. రోగులకు అవసరం లేని స్కానింగ్‌లు, వైద్య పరీక్షలు చేయిస్తూ వేల రూపాయల ఆర్థిక భారం మోపుతున్నారని అన్నారు. కొన్ని ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్ల మధ్య కమీషన్ల వ్యవహారం నడుస్తోందని, ఒక్కో రోగిపై 50 శాతానికి పైగా రిఫరల్ కమీషన్ చెల్లిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ విధానంతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డీఎంహెచ్‌వో అధికారులు వెంటనే స్పందించి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న సెంటర్లను గుర్తించి సీజ్ చేయాలని, అధిక ఫీజులు వసూలు చేసే కేంద్రాలపై జరిమానాలు విధించాలని డిమాండ్ చేశారు. అన్ని డయాగ్నోస్టిక్, స్కానింగ్ సెంటర్లలో ప్రభుత్వ నిర్ణయించిన ఫీజుల పట్టికను తప్పనిసరిగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు స్పందించకపోతే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బసవరాజు, బి. మహేష్ బాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, నాయకులు సురేష్, బద్రి, రఘు, శరత్, రామ్‌రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలే ప్రాధాన్యతగా సంక్షేమ పథకాలు

- **కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**

**సిద్దిపేట బ్యూరో, అక్టోబర్ 8 (జనంసాక్షి):** మహిళల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందని కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని వైశ్య సంక్షేమ సంఘ భవనంలో సిద్దిపేట నియోజకవర్గానికి చెందిన 140 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలో మహిళలకు ఇందిరమ్మ చీరలను మంత్రి పంపిణీ చేశారు.

**ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...** మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, కుట్టుమిషన్ల పంపిణీతో పాటు మహిళలు వ్యాపార వేత్తలుగా ఎదిగేందుకు పెట్రోల్ బంకులు కేటాయించి ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రతిరోజూ 20 లక్షల బ్రేక్‌ఫాస్ట్‌లు అందించడమే లక్ష్యమని తెలిపారు.

పేదలు గుడిసెల్లో నివసించకూడదనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని, సిద్దిపేట నియోజకవర్గంలో మంజూరైన 3,500 ఇళ్లలో 2,500 నిర్మాణాలు పూర్తయ్యాయని పేర్కొన్నారు. పేదలకు ఉచిత సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు అందిస్తున్నామని, నాణ్యమైన విద్య కోసం తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేశామని తెలిపారు. దుబ్బాకలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయనున్నట్లు, ఇందులో 2,500 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తారని చెప్పారు.





ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశముందని, నీటి వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ సూచనలు పాటిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు.

**జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ...** ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం వంటి పథకాలలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మహిళలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపెల్లి చంద్రం, ఆర్డీవో సదానందం, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధిలో బ్యాంకుల పాత్ర కీలకం

### ప్రజల ఆర్థిక ప్రగతికి విస్తృతంగా రుణాలు అందించాలి: కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 8 (జనంసాక్షి):** జిల్లా ప్రజల ఆర్థిక ప్రగతికి, పేదలు, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు, వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి బ్యాంకులు విస్తృతంగా రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన మొదటి త్రైమాసిక జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ) బ్యాంకర్ల సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వివిధ బ్యాంకుల రుణ పథకాలు, లక్ష్యాల సాధన, ప్రభుత్వ పథకాల కింద రుణాల మంజూరు, మహిళా సంఘాలు, వ్యవసాయ అనుబంధ రంగాలకు అందించిన రుణాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయంతో కలిసి సమీక్షించారు.

**కలెక్టర్ మాట్లాడుతూ...** విద్యా రుణాలు, ఎంఎస్ఎంఈ రుణాలు, పీఎం సూర్య ఘర్ పథకం, వ్యవసాయ రుణాలు, పెట్టుబడి రుణాల మంజూరును పెంచాలని బ్యాంకర్లను ఆదేశించారు. సంక్షేమ కార్పొరేషన్ల ద్వారా అమలవుతున్న పథకాల కింద అర్హులకు సకాలంలో రుణాలు అందించాలని సూచించారు. రుణాల మంజూరులో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు బ్యాంకర్లు, ప్రభుత్వ శాఖలు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలన్నారు.

విద్యార్థులకు విద్యా రుణాలపై అవగాహన కల్పించి ఉన్నత విద్యకు ప్రోత్సహించాలని, వ్యవసాయ రుణాల మంజూరు, రెన్యువల్ సమయంలో రీసర్వే కారణంగా తలెత్తే సమస్యలను రెవెన్యూ అధికారులతో



సమన్వయం చేసుకుని పరిష్కరించాలని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో ఆధార్ సేవలు అందుబాటులో లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటూ, సమీప ప్రాంతాల్లోనే ఆధార్ సేవలు అందించేందుకు అవసరమైన సిబ్బంది, సాంకేతిక సదుపాయాలతో శాశ్వత కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

ప్రభుత్వ శాఖలు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి అవసరమైన పత్రాలను బ్యాంకులకు సమర్పించాలని, బ్యాంకర్లు దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిశీలించి రుణాల మంజూరును వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయం, చిన్నతరహా పరిశ్రమలు, మహిళా సంఘాలు, యువతకు రుణాలు అందించడం ద్వారా జిల్లా ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. సమావేశంలో డీఆర్డీవో పాండు, యూనియన్ బ్యాంక్ రీజినల్ మేనేజర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, ఆర్బీఐ మేనేజర్ ప్రదీప్ చంద్ర నాయక్, నాబార్డ్ అధికారి చందు, వివిధ బ్యాంకుల మేనేజర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదం నగదు విలువైన పత్రంలు బూడిద పాలు

- **నేరడగం గ్రామంలో అగ్నిప్రమాదం నగదు, విలువైన పత్రాలు బూడిద**



**మాగనూర్, (జనంసాక్షి):** మాగనూర్, అక్టోబర్ 8, 2026: మాగనూర్ మండలం నేరడగాం గ్రామంలో తాళం వేసి ఉన్న ఒక ఇంట్లో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించి ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ ప్రమాదంలో విలువైన పత్రాలు, గృహోపకరణాలు మరియు నగదు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. మాగనూర్ ఎస్సై పి. అశోక్ బాబు తెలిపిన వివరాల ప్రకారం. నేరేడుగాం గ్రామానికి చెందిన రైతు షేకసింది వెంకట్రాములు (46) అక్టోబర్ 1న తన ఇంటికి తాళం వేసి భార్య కవితతో కలిసి ముంబై వెళ్లాడు. అక్టోబర్ 6వ తేదీ రాత్రి సుమారు 2:00 గంటల సమయంలో వారి ఇల్లు తగలబడుతుండటాన్ని గమనించిన వెంకట్రాములు అన్న కుమారుడు సాయిబన్న, స్థానికులతో కలిసి ఇంటి తాళాలు పగలగొట్టి మంటలను అదుపు చేశారు. అనంతరం ఈ విషయాన్ని ఫోన్ ద్వారా వెంకట్రాములుకు సమాచారం అందించారు.

అక్టోబర్ 7 రాత్రి ఇంటికి చేరుకున్న బాధితులు పరిశీలించగా, ఇంట్లోని ఇనుప బీరువాలో ఉన్న బట్టలు, రూ. 48,000 నగదు, మఖ్తల్ లోని ప్లాట్ల కాగితాలు, ముంబైలోని 5 ఇండ్ల రిజిస్ట్రేషన్ పత్రాలు, ఎల్.ఐ.సి (LIC) బాండ్లు, పిల్లల పుట్టినరోజు ధృవీకరణ పత్రాలు మరియు బైక్ (టీఎస్ 06 జు 2749) ఒరిజినల్ ఆర్.సి పూర్తిగా కాలిపోయాయి.

వీటితో పాటు ఇంట్లోని ఎల్‌జీ టీవీ, ఎల్‌జీ ఫ్రిడ్జ్, కూలర్ తదితర సామాగ్రి పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఇంట్లో ఎవరూ లేని సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ (Short Circuit) వల్ల ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంకట్రాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాగనూర్ పోలీసులు క్రిమినల్ కేసు నెం. 175/2026 (అగ్నిప్రమాదం) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్‌లలో వైద్యాధికారులు తనిఖీలు

**నారాయణపేట జిల్లా బ్యూరో అక్టోబర్ 8 (జనంసాక్షి):** మద్దూర్ పట్టణంలోని ఓ ప్రైవేట్ క్లినిక్‌లో ఈ నెల 6న మహిళ మృతి చెందిన ఘటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డి ఎం ఎచ్ ఓ డాక్టర్ కె. జయచంద్ర మోహన్ ఆధ్వర్యంలో డిప్యూటీ డి ఎం ఎచ్ ఓడాక్టర్ సిద్దప్పతో కలిసి జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు, వైద్య సంస్థల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్‌లలో వైద్య సేవల నిర్వహణను పరిశీలించడంతో పాటు, అక్కడ పనిచేస్తున్న వైద్యుల విద్యార్హతలు, మెడికల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, వృత్తిపరమైన అర్హతలు, ఆసుపత్రి లైసెన్సులు తదితర చట్టబద్ధమైన పత్రాలను అధికారులు తనిఖీ చేశారు. అలాగే అవసరమైన రికార్డులు, రిజిస్టర్ల నిర్వహణ, సంబంధిత నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనే



అంశాలను పరిశీలించారు. అర్హత కలిగిన చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ పొందిన వైద్యులే వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రుల నిర్వహణలో అన్ని చట్టబద్ధమైన నిబంధనలు, రోగుల భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు సంబంధిత ఆసుపత్రుల యాజమాన్యాలకు సూచించారు. ఈ తనిఖీల్లో డాక్టర్ పవని, సి ఎచ్‌సి సూపరింటెండెంట్, విజయ్ కుమార్, ఎన్‌సిడి కోఆర్డినేటర్, భిక్షపతి, డిపిఓ, శ్రీనివాసులు, డిప్యూటీ డిఈఎంఓతో పాటు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## ఉర్సు వేడుకలను జయప్రదం చేయండి

**జడ్చర్ల, అక్టోబర్ 8 (జనంసాక్షి):** పట్టణంలోని పాత బజార్, పెద్దగుట్ట వెనుక ఉన్న హజ్రత్ సయ్యద్ హలీం షా సాహెబ్ ఖాద్రి (రహమతుల్లాహ్ అలై), హజ్రత్ సయ్యద్ కలీం షా సాహెబ్ ఖాద్రి (రహమతుల్లాహ్ అలై)ల 310వ ఉర్సు షరీఫ్ ఉత్సవాలను విజయవంతం చేయాలని దర్గా నిర్వహణ కమిటీ ప్రతినిధులు గురువారం కోరారు. ఉత్సవాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఘనంగా పూర్తయ్యాయని తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా అక్టోబర్ 9న పవిత్ర గంధం (సందల్) కార్యక్రమం, అక్టోబర్ 10న ఉర్సు షరీఫ్ ప్రత్యేక ధార్మిక కార్యక్రమాలు, అక్టోబర్ 11న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు భక్తులందరికీ దావతే ఆమ్ నిర్వహించనున్నారు. ఉత్సవాలకు పరిసర ప్రాంతాల ప్రజలు, భక్తులు విశేష సంఖ్యలో హాజరై దైవ దర్శనం చేసుకోవాలని, దావతే ఆమ్ ప్రసాదాన్ని స్వీకరించి ఉర్సు వేడుకలను జయప్రదం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.



## ఓబులాపూర్ గేటు వద్ద బైక్ స్కిడ్ అయి మహిళ మృతి

**మాగనూర్, అక్టోబర్ 8 (జనంసాక్షి):** ఓబులాపూర్ గేటు సమీపంలో బుధవారం సాయంత్రం బైక్ స్కిడ్ అయి రాయిచూర్ లక్ష్మి (46) మృతి చెందింది. భర్త లక్ష్మణతో కలిసి మఖ్తల్ నుంచి వస్తుండగా కుక్క అడ్డురావడంతో బైక్ అదుపుతప్పి కిందపడింది. తలకు తీవ్ర గాయాలైన ఆమెను ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కుమారుడి ఫిర్యాదుతో మాగనూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## హాస్టల్ మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

నిరంజన్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానిక కౌన్సిలర్ బండారు అరుణ జ్యోతి ఆహ్వానం మేరకు వార్డులో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వెనుక భాగంలోని హాస్టల్ నుంచి వెలువడుతున్న మురుగునీరు రోడ్లపైకి ప్రవహిస్తుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని చైర్‌పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను పరిశీలించిన మాధవి రమేష్. హాస్టల్ మురుగునీరు రోడ్లపైకి రాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కమిషనర్‌కు సూచించారు. కేవలం పూడికతీత పనులతో సమస్య పరిష్కారం కాదని, హాస్టల్ నుంచి వెలువడే మురుగునీటికి శాశ్వత పరిష్కారం చూపేలా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. సమస్యలను పరిశీలించేందుకు వచ్చిన ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ పర్యటనలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కదిరె రాములు, డీఈ, ఏఈలు ప్రశాంత్, మేఘనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పెన్షన్ దారుల వెరిఫికేషన్

**ఊర్కొండ, అక్టోబర్ 7 (జనంసాక్షి):** ఊర్కొండ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో నూతన పెన్షన్ దరఖాస్తుదారుల వెరిఫికేషన్ నిర్వహించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి చిన్న ఓబులేసు గ్రామాల్లో పర్యటించి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అర్హులకు పెన్షన్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పీఆర్టీయూ నారాయణపేట మండల నూతన కార్యవర్గం ఎన్నిక

**నారాయణపేట, అక్టోబర్ 8 (జనంసాక్షి):** పీఆర్టీయూ నారాయణపేట మండల అధ్యక్షుడిగా మొగ్లన్ జనార్దన్, ప్రధాన కార్యదర్శిగా సాయప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, సంఘ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా నాయకులు సూచించారు.

